# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY CELEBRATIONS సూర్య జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 29 జూలై, 2025 | సంపుటి : 04 / సంచిక : 177/ పేజీలు : 8 / వెల : రూ.5/-





ఆపరేషన్ సింధూర్‌పై పార్లమెంట్‌లో ఏం జరగబోతోంది ?

## మరో 20 ఏళ్లు వైకాపా అధికారంలోకి...

# వచ్చే అవకాశం లేదు



- జనసేన కార్యకర్తలు వైకాపా అరాచకాలపై పోరాటం చేయాలి
- కూటమి ప్రభుత్వం సమన్వయంతో సమర్థంగా పరిపాలిస్తోంది
- చిన్నచిన్న లోపాలు ఉంటే వాటిని సమన్వయ కమిటీ పరిష్కరిస్తుంది
- నెలలో ఐదు నుంచి పది రోజుల పాటు ఉత్తరాంధ్ర జనసేన కార్యకర్తలను కలుస్తాను
- మరి కొద్దిరోజుల్లో జనసేన సభ్యత్వ నమోదు జరుగుతుంది
- పెద్ద సంఖ్యలో ప్రజలను పార్టీలో చేర్చాలి..: నాగబాబు

**విశాఖపట్న :** జనసేన కార్యకర్తలు వైకాపా అరాచకాలపై పోరాటం చేయాలని ఎమ్మెల్సీ నాగబాబు అన్నారు. సీతంపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మరో 20 ఏళ్లు వైకాపా అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. కూటమి ప్రభుత్వం సమన్వయంతో సమర్థంగా పరిపాలిస్తోందని చెప్పారు. చిన్నచిన్న లోపాలు ఉంటే వాటిని సమన్వయ కమిటీ పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. "నేను ఉత్తరాంధ్రలోనే ఉంటాను. నెలలో ఐదు నుంచి పది రోజుల పాటు ఉత్తరాంధ్ర జనసేన కార్యకర్తలను కలుస్తాను. దామాషా ప్రకారం జనసేనకు నామినేటెడ్ పదవులు వస్తాయి. మరి కొద్దిరోజుల్లో జనసేన సభ్యత్వ నమోదు జరుగుతుంది. పెద్ద సంఖ్యలో ప్రజలను పార్టీలో చేర్చాలి" అని నాగబాబు తెలిపారు

2



ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ఛైర్మన్‌తో

### నారా లోకేశ్ భేటీ

- ఏపీలో యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తాం
- 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యం
- ఇందుకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2024ను ప్రకటించాం

## ఆపరేషన్ సిందూర్.. 100కి పైగా ఉగ్రవాదులను..

# మట్టుబెట్టాం..!!

**పహల్గాంలో ఉగ్రదాడి** **హేయమైన చర్య**

- మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారు..
- ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు
- పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారు
- పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌ను వణికించిన 'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెంటులో వాడీవేడి చర్చ
- "మే 7 రాత్రి భారత బలగాలు తమ శక్తి, సామర్థ్యాలు చాటిచెప్పాయి...
- పీవోకే, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపారు
- మన సైనికులు ఏడు ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశారు
- కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశారు
- సిందూర్ అనేది వీరత్వానికి, శౌర్యానికి ప్రతీక...
- ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సైన్యానికి అభినందనలు...
- దేశ ప్రజలను రక్షించడం మా ప్రభుత్వ బాధ్యత...: రాజ్‌నాథ్ సింగ్



**దిల్లీ:** పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌ను వణికించిన 'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెంటులో వాడీవేడి చర్చ మొదలైంది. ఈ సందర్భంగా

..2వ పేజీలో

## జమ్మూకశ్మీర్‌లో 'ఆపరేషన్ మహదేవ్'..

# ముగ్గురు పహల్గాం ఉగ్రవాదుల హతం

- గత కొన్ని రోజులుగా దళాలు పకడ్బందీగా ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది
- దాచిగామ్ అడవుల్లో రెండ్రోజుల క్రితం అనుమానాస్పద కమ్యునికేషన్లను భద్రతా దళాలు పసిగట్టాయి
- స్థానిక సంచార జాతుల వారు కూడా ఉగ్రవాదుల కదలిలపై భద్రతా దళాలకు సమాచారం అందించారు
- సోమవారం చాలా బృందాలను సైన్యం ఆ ప్రదేశాలకు తరలించింది
- ముష్కర మూక షాక్ నుంచి కోలుకొనేలోపే శరవేగంగా ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది
- చిక్కటి అరణ్యంలో ఓ గొయ్యి తవ్వి దానిపై టెంట్ వేసుకొని వీరు నక్కారు..
- మృతిచెందిన ముగ్గురూ విదేశీ ఉగ్రవాదులే.. వీరు లష్కరే తయిబాకు చెందినవారు..
- ఘటనాస్థలంలో ఏకే-47 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు...

జమ్మూకశ్మీర్‌లో సోమవారం జరిగిన 'ఆపరేషన్ మహాదేవ్'లో పహల్గాం దాడితో సంబంధం ఉన్న ముగ్గురు ఉగ్రవాదులను సైనిక దళాలు మట్టుబెట్టాయి. ఈ విషయాన్ని సైన్యం ధ్రువీకరించినట్లు ఆల్‌- ఇండియా రేడియో వెబ్‌సైట్‌లో వెల్లడించింది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. ఈ ఆపరేషన్ కోసం గత కొన్ని రోజులుగా దళాలు పకడ్బందీగా ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. దాచిగామ్ అడవుల్లో రెండ్రోజుల క్రితం అనుమానాస్పద కమ్యునికేషన్లను భద్రతా దళాలు పసిగట్టాయి. దీనికి



తోడు.. స్థానిక సంచార జాతుల వారు కూడా ఉగ్రవాదుల కదలిలపై భద్రతా దళాలకు సమాచారం అందించారు. సోమవారం చాలా బృందాలను సైన్యం ఆ ప్రదేశాలకు తరలించింది. ఉదయం 11.30 గంటల

..2వ పేజీలో



## శ్రీవారిని దర్శించుకున్న

# వెంకయ్య నాయుడు

**వీఐపీలకు మాజీ ఉపరాష్ట్రపతి కీలక సూచనలు**

**స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమల ప్రపంచంలోని హిందువులందరికీ స్ఫూర్తి కేంద్రంగా అభివర్ణించారు. భక్తులు సమర్పించే కానుకలు ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు...**

స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమల ప్రపంచంలోని హిందువులందరికీ స్ఫూర్తి కేంద్రంగా అభివర్ణించారు. భక్తులు సమర్పించే కానుకలు ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రధానంగా ఖర్చు చేయాలని వెంకయ్య సూచించారు. ఆలయ నిధుల విషయంలో ప్రభుత్వాలు రాజకీయ జోక్యం చేసుకోకూడదన్నారు. భక్తులు సమర్పించే


..2వ పేజీలో

## ఏపీ, అమరావతిలో చేపట్టే హౌసింగ్ ప్రాజెక్టుల్లో...

# భాగస్వాములు కావాలి

**సింగపూర్‌లో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది**

- బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు తీర్చిదిద్దింది
- సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులతో సీఎం బృందం భేటీ
- సింగపూర్ అర్బన్ రీడెవలప్‌మెంట్ అథారిటీ అధికారులతో సీఎం బృందం భేటీ
- రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలను సీఎం పంచుకున్నారు
- బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉంది
- పర్యావరణం దెబ్బతినకుండా చేపట్టిన అర్బన్ ప్రాజెక్టు అద్భుతంగా ఉంది
- సింగపూర్ అధికారులతో చంద్రబాబు



సింగపూర్‌లో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా 10 వేల కుటుంబాలు నివసించే బిడదారి ఎస్టేట్‌కు చంద్రబాబు వెళ్లారు. సిటీ ఇన్ ఎ గార్డెన్ హౌసింగ్ విశిష్టతలను సింగపూర్ అధికారులు ఆయనకు వివరించారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు తీర్చిదిద్దింది. సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులతో సీఎం బృందం భేటీ అయింది. పట్టణ, నగర ప్రాంతాల్లో నాణ్యమైన నివాస గృహాల నిర్మాణంపై వారు చర్చించారు. చెట్లు తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా చేస్తున్న నిర్మాణాలపై సింగపూర్ అధికారులు వివరణ ఇచ్చారు. సింగపూర్ అర్బన్ రీడెవలప్‌మెంట్ అథారిటీ అధికారులతో సీఎం బృందం భేటీ అయింది. ప్రపంచ బ్యాంకు అధికారులతోనూ సమావేశమయ్యారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలను సీఎం పంచుకున్నారు. ఏపీలో అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై సమావేశంలో చర్చించారు. బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉందని సీఎం అన్నారు. పర్యావరణం దెబ్బతినకుండా చేపట్టిన అర్బన్ ప్రాజెక్టు అద్భుతంగా ఉందన్నారు. ఉత్తమ విధానాలు, అనుభవాలను ఉపయోగించి కొత్త నగరం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఏపీ, అమరావతిలో చేపట్టే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని చంద్రబాబు తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్..

# 100కి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం

**(మొదటిపేజి తరువాయి)** రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టామన్నారు. "మే 7 రాత్రి భారత బలగాలు తమ శక్తి, సామర్థ్యాలు చాటిచెప్పాయి. పీవోకే, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపారు. మన సైనికులు ఏడు ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశారు. కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశారు. సిందూర్ అనేది వీరత్వానికి, శౌర్యానికి ప్రతీక. ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సైన్యానికి అభినందనలు. దేశ ప్రజలను రక్షించడం మా ప్రభుత్వ బాధ్యత.

**జమ్మూకశ్మీర్‌లో 'ఆపరేషన్ మహదేవ్'.. పహల్గాం దాడి ఉగ్రవాదుల హతం..?...** ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైన్యం మనపై దాడికి దిగింది. దాయాది దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. మన సైనికులు మిసైళ్లతో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌లోని మిసైల్ లాంఛింగ్ స్టేషన్ ధ్వంసమైంది. శత్రువుల దాడులను భారత రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. మన వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసింది. ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా సైనికులు దాడులు జరిపారు. ఉగ్ర శిబిరాల్లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదులను హతమార్చాం. భారత దాడులను అనేక దేశాలు సమర్థించాయి. సరిహద్దులు దాటి వెళ్లడం.. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం కాదు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే సంస్థలను ధ్వంసం చేయడమే మా లక్ష్యం. యుద్ధం మా లక్ష్యం కాదు.. ఉగ్రవాదులకు బుద్ధి చెప్పడమే మా విధానం.

**కాళ్ల బేరానికి వచ్చిన పాక్...** మనం చేసిన దాడులతో పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. మన త్రివిధ దళాలను తట్టుకోలేక పాక్ డీజీఎంవో వెంటనే మనకు ఫోన్ చేశారు. మాతృభూమి రక్షణలో మన సైనికుల వీరత్వం కనిపిస్తోంది. భుజ్, ఉధంపూర్ స్థావరాలకు వెళ్లి మన సైనికుల సత్తా ప్రత్యక్షంగా చూశా. సైనిక సత్తాను ప్రశ్నించడం విపక్షాలకు సరికాదు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలి.

**స్నేహ హస్తం.. భారత్ గొప్పతనం.,** 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరు.

**చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి..** ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుంది" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇటు పార్లమెటులో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరుగుతుండటం, అటు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో దీని గురించి గూగుల్‌లో వార్తలు ట్రెండ్ అవుతున్నాయి.

## శ్రీవారిని దర్శించుకున్న వెంకయ్య నాయుడు

**(మొదటిపేజి తరువాయి)** కానుకలు ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దని సూచనలు చేశారు. ప్రతి ఊరిలో గుడి ఉండాలి. గుడి, బడి లేని ఊరు ఉండకూడదన్నారు వెంకయ్య నాయుడు. వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే తిరుమల దర్శనానికి రావాలని సూచించారు. ఏడాదికి ఒకసారి దర్శనానికి వచ్చే పద్ధతిని ప్రజాప్రతినిధులు పాటించాలన్నారు. వీఐపీలను పరిమితం చేస్తే సామాన్య భక్తులకు ఇబ్బంది ఉండదుని అన్నారు. తిరుమలకు వచ్చే ప్రజాప్రతినిధులు మరింత బాధ్యతగా, హుందాగా వ్యవహరించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ తిరుమల శ్రీనివాసుని దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన సందర్భంగా, ఇక్కడి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో అన్నప్రసాదాన్ని స్వీకరించడం ఆనందదాయకం. చక్కని రుచితో పాటు, శుచిగా నిత్యం వేలాది మంది భక్తులకు స్వామి వారి అన్నప్రసాదం... మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించడం ఆనందదాయకంగా ఉందని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. అన్నప్రసాదాన్ని చాలా చక్కని రుచితో పాటు శుచిగా చేస్తున్నారని ప్రశంసించారు. నిత్యం వేలాది మంది భక్తులకు స్వామివారి అన్నప్రసాదం అందజేస్తున్నఈ కేంద్రం నిర్వహణా బృందానికి అభినందనలు తెలిపారు. ఈ స్ఫూర్తిని అన్ని ఆలయాలు ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు వెంకయ్య నాయుడు.

## ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ చైర్మన్‌తో

# నారా లోకేశ్ భేటీ

**ఏపీలో యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తాం**

**2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యం**

**ఇందుకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2024ను ప్రకటించాం**

**అమరావతి :** ఏపీ ఎంపిక చేసిన ఒక ఐటిఐలో రెన్యువబుల్ ఎనర్జీపై ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ సైమన్ టాన్



అంగీకారం తెలిపారు. సింగపూర్ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేశ్ చేసిన పలు సిఫార్సులకు ఆయన సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మాట్లాడి ఏపీలో యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు. ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ సైమన్ టాన్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇందుకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2024ను ప్రకటించామన్నారు.

## కోనేరు హంపీకి తప్పని ఓటమి..

**తొలి భారత మహిళగా దివ్య దేశ్‌ముఖ్ రికార్డ్..**

**జార్జియాలోని బటుమిలో సోమవారం జరిగిన FIDE మహిళల చెస్ ప్రపంచ కప్ టైటిల్‌ను భారత క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ టైబ్రేకర్లలో తన స్వదేశీయురాలు కోనేరు హంపీని ఓడించి గెలుచుకుంది. మొదటి గేమ్‌ను డ్రా చేసుకున్న 19 ఏళ్ల దివ్య రెండవ రాపిడ్ గేమ్‌లో విజయం సాధించింది.**

జార్జియాలోని బటుమిలో సోమవారం జరిగిన FIDE మహిళల చెస్ ప్రపంచ కప్ టైటిల్‌ను భారత క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ టైబ్రేకర్లలో తన స్వదేశీయురాలు కోనేరు హంపీని ఓడించి




గెలుచుకుంది. మొదటి గేమ్‌ను డ్రా చేసుకున్న 19 ఏళ్ల దివ్య రెండవ రాపిడ్ గేమ్‌లో విజయం సాధించింది. బ్లాక్ పావులతో ఆడుతున్న హంపి.. ఓ తప్పిదం చేయడంతో.. దివ్య ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఒక ప్రయోజనాన్ని పొందింది. దీంతో దివ్య తన కెరీర్‌లో అతిపెద్ద విజయాన్ని సాధించి, భారత్ తరపున 4వ మహిళా గ్రాండ్ మాస్టర్‌గా అవతరించింది. ఈ విజయం దివ్యకు గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను కూడా సంపాదించిపెట్టింది. హంపి, ఆర్. వైశాలి, హారిక ద్రోణవల్లి తర్వాత గ్రాండ్‌మాస్టర్ అయిన నాల్గవ భారతీయ మహిళగా ఆమె నిలిచింది. కేవలం 19 ఏళ్ల దివ్య ఈ టైటిల్‌ను గెలుచుకోవడం గమనార్హం. దీంతో ప్రపంచ కప్ గెలిచిన తొలి భారతీయ మహిళా చెస్ స్టార్‌గా ఆమె నిలిచింది. గత సంవత్సరం, దివ్య జూనియర్ ప్రపంచ ఛాంపియన్ టైటిల్‌ను గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆమె మహిళల చెస్ ప్రపంచ కప్ ఛాంపియన్‌గా కూడా నిలిచింది. ఇది మాత్రమే కాదు, ఈ టైటిల్ విజయంతో, ఆమె ఇప్పుడు భారతదేశపు నాల్గవ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా కూడా నిలిచింది.

## ఏపీ, తెలంగాణలో వెదర్ రిపోర్ట్..

# వచ్చే 3 రోజులు నాన్‌స్టాప్ వర్షాలే వర్షాలు..

ఏపీలో నేడు రేపు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అవకాశముంది. మిగతా జిల్లాలో



చెదురుమదురుగా వానలు పడతాయి గోదావరి, కృష్ణా నది వరద ప్రవాహం పూర్తి స్థాయిలో వరద తగ్గే వరకు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు వాతావరణ శాఖ అధికారులు. ఆగ్నేయ దిశలో తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కొనసాగుతుంది.ఈ ప్రభావంతో ఇవాళ, రేపు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశముంది..గంటకు 30 నుంచి 40 కిమీ వేగంతో గాలులు వీస్తాయి.

## జమ్మూకశ్మీర్‌లో 'ఆపరేషన్ మహదేవ్'..

# ముగ్గురు పహల్గాం ఉగ్రవాదుల హతం

**(మొదటిపేజి తరువాయి)** సమయంలో 24 రాష్ట్రీయ రైఫిల్స్, 4 పారా కమాండోల బృందం ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించింది. ముష్కర మూక షాక్ నుంచి కోలుకొనేలోపే శరవేగంగా ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ స్థావరంలో మొత్తం ఐదు నుంచి ఏడుగురు ఉగ్రవాదులున్నట్లు సమాచారం. చిక్కటి అరణ్యంలో ఓ గొయ్యి తవ్వి దానిపై టెంట్ వేసుకొని వీరు నక్కారు. ఈ క్రమంలో గాలింపు చేపట్టిన భద్రతా దళాలకు లిద్వాస్ ప్రాంతంలో తొలిసారి ఉగ్రవాదులు భద్రతా దళాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ విషయాన్ని చినార్ కోర్ కూడా 'ఎక్స్'లో ధ్రువీకరించింది. ఇప్పటికే పహల్గాం ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిన పర్వీజ్ అహ్మద్ జోథార్, బషీర్ అహ్మద్‌లను గత నెల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. దాచిగామ్ సమీంలోని మహాదేవ్ పర్వతం ఆధారంగా ఈ ఆపరేషన్‌కు పేరు పెట్టారు. ఎన్‌కౌంటర్ జరుగుతున్న ప్రదేశం జబర్వన్–మహదేవ్ పర్వతాల మధ్య జరుగుతోంది. అందుకే ఈ పేరు పెట్టారు. ఈ ఆపరేషన్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు, భారత సైన్యం, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా చేపట్టాయి. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోంది. మృతిచెందిన ముగ్గురూ విదేశీ



ఉగ్రవాదులే.. వీరు లష్కరే తయిబాకు చెందినవారు. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో కార్డన్‌సెర్చ్ చేపట్టారు. ఘటనాస్థలంలో ఏకే–47 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న భద్రతా దళాలను నార్తర్న్ కమాండ్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ అభినందించారు. దళాలు వేగంగా స్పందించి చర్యలు తీసుకొన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడినుంచి పరారయ్యారు. అప్పటినుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. వీరిలో ఒక్కొక్కరి తలపై రూ.20లక్షల వరకు రివార్డును ఇప్పటికే ప్రకటించారు. ఇటు పార్లమెటులో ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరుగుతుండటం, అటు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో దీని గురించి గూగుల్‌లో వార్తలు ట్రెండ్ అవుతున్నాయి.

## ఇండియాలో ఎలన్ మస్క్ స్టార్ లింక్‌పై...

# పరిమితులు..!

**తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం**

**కేంద్ర ప్రభుత్వం స్టార్ లింక్ కంపెనీకి భారతదేశంలో 20 లక్షల కనెక్షన్ల పరిమితి విధించింది. టెలికాం మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇది BSNL, ఇతర టెలికాం కంపెనీలకు ఉపశమనం కలిగించింది. స్టార్ లింక్ 200 Mbps వేగం అందిస్తుందని, కానీ దాని సామర్థ్యం పరిమితం అని ప్రభుత్వం తెలిపింది.**

ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ కంపెనీకి ఇండియాలో పరిమితులు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలు అందించే స్టార్‌లింక్ భారతదేశంలో



20 లక్షల కనెక్షన్‌లను మాత్రమే కలిగి ఉంటుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం వెల్లడించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్, ఇతర టెలికాం కంపెనీలకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకోవచ్చు. బిఎస్ఎన్ఎల్ సమీక్ష సమావేశంలో టెలికాం శాఖ సహాయ మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. స్టార్‌లింక్ భారతదేశంలో 20 లక్షల మంది కస్టమర్లను మాత్రమే కలిగి ఉంటుంది. 200 Mbps వరకు వేగాన్ని అందిస్తుంది. అది టెలికాం సేవలను ప్రభావితం చేయదు అని మంత్రి అన్నారు. BSNL గణనీయమైన ఉనికిని కలిగి ఉన్న గ్రామీణ, మారుమూల ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని శాట్కామ్ సేవలు అందించాలని భావిస్తున్నారు. స్టార్‌లింక్ కనెక్షన్‌లపై పరిమితి దాని ప్రస్తుత సామర్థ్యం కారణంగా ఉందని పేర్కొన్నారు. శాట్‌కామ్ సేవలకు ముందస్తు ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుందని, నెలవారీ ఖర్చు దాదాపు రూ.3,000 ఉండవచ్చని మంత్రి అన్నారు. బిఎస్ఎన్ఎల్ 4జి రోల్ అవుట్ పూర్తయిందని, ప్రస్తుతానికి టారిఫ్‌లను పెంచే ఆలోచన లేదని మంత్రి అన్నారు. మాకు మార్కెట్ ముందు కావాలి. సుంకాల పెంపుదల ప్రణాళిక లేదు అని ఆయన అన్నారు. 4G సేవలను అందుబాటులోకి తీసుకురావడం వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో BSNL ఆదాయంలో 20–30 శాతం పెరుగుదల కనిపించిందని, సాంకేతికత స్థిరపడుతోందని మంత్రి అన్నారు.

## వారెవ్వా.. రోజుకు రూ.50 కడితే.. చేతికి రూ.35 లక్షలు..

**పోస్టాఫీస్‌లో సూపర్ స్కీమ్..**

**ఈ పోస్టాఫీసు పథకంలో పెట్టుబడి పెడితే భారీ రాబడి అందుకోవచ్చు. ఐదు సంవత్సరాల తర్వాత బోనస్ ప్రయోజనం కూడా లభిస్తుంది. అంతేకాకుండా మీరు నాలుగేళ్ల తర్వాత ఈ పాలసీపై రుణం కూడా తీసుకోవచ్చు. మీకు కావాలంటే, పాలసీ ప్రారంభించిన మూడు సంవత్సరాల తర్వాత దానిని ఆపేయొచ్చు.**

పోస్ట్ ఆఫీస్ పథకాలకు ఈ మధ్య క్రేజ్ బాగా పెరిగింది. పోస్టాఫీస్ స్కీమ్స్ రిస్క్ లేకుండా బెస్ట్‌గా ఉండడంతో చాలా మంది అటు వైపు వైపు చూస్తున్నారు. దీంతో దేశవ్యాప్తంగా పోస్టాఫీస్ పథకాల్లో చాలా మంది పెట్టుబడులు పెడుతున్నారు. పోస్టాఫీస్ అందించే




మరో అద్భుతమైన పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో, మీరు రోజుకు 50 రూపాయలు అంటే నెలకు 1500 రూపాయలు మాత్రమే పెట్టుబడి పెట్టడం ద్వారా రూ.35 లక్షల రూపాయల వరకు అందుకుంటారు. ఈ పథకం గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం..

**గ్రామ సురక్ష యోజన అంటే ఏంటీ..** గ్రామ సురక్ష యోజనలో పెట్టుబడి పెట్టడం ద్వారా బోనస్‌తో సహా రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. ఈ మొత్తాన్ని పెట్టుబడిదారుడు 80 ఏళ్ల వయస్సులో అందుకుంటాడు. అంతకుముందే మరణిస్తే నామినీకి డబ్బు మొత్తం అందిస్తారు. 19 ఏళ్ల నుంచి 55 ఏళ్ల వయస్సు గల ఏ భారతీయ పౌరుడైనా ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో కనీసం రూ. 10,000 నుంచి గరిష్ఠంగా రూ. 10 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు మీ వీలును బట్టి ప్రతి నెలా, మూడు నెలలు, ఆరు నెలలు లేదా ఏటా ప్రీమియంను డిపాజిట్ చేయవచ్చు. ఉదాహరణకు.. ఎవరైనా 19 ఏళ్ల వయస్సులో ఈ పథకాన్ని తీసుకుంటే, అతను 55 ఏళ్ల వరకు ప్రతి నెలా దాదాపు రూ. 1,515 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.

**బోనస్ – రుణ సౌకర్యం..** గ్రామ సురక్ష యోజనలో పెట్టుబడి పెట్టే వారు ఐదేళ్ల తర్వాత బోనస్ ప్రయోజనాన్ని కూడా పొందుతారు. దీనితో పాటు నాలుగేళ్ల తర్వాత మీరు ఈ పాలసీపై రుణం కూడా తీసుకోవచ్చు. మీరు కోరుకుంటే, పాలసీ ప్రారంభించిన మూడేళ్ల తర్వాత దీనిని నిలిపివేయవచ్చు. మీరు డిపాజిట్ చేసే ప్రతి రూ.వెయ్యి రూపాయలకు ఏడాదికి రూ.60 బోనస్ వస్తుంది. మీకు ఎంత మొత్తం వస్తుంది?... మీరు రోజుకు 50 రూపాయలు మాత్రమే ఆదా చేస్తే, అంటే నెలకు దాదాపు 1,500 రూపాయలు డిపాజిట్ చేస్తే బాగుంటుంది. కాబట్టి ఈ పథకం కింద మెచ్యూరిటీ సమయంలో రూ. 35 లక్షల వరకు అందుకోవచ్చు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 88 కింద పన్ను మినహాయింపులు కూడా ఉన్నాయి మెచ్యూరిటీ పీరియడ్‌ను బట్టి డబ్బు మారుతుంది.. 55 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ – దాదాపు రూ. 31.60 లక్షలు... 58 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ – దాదాపు రూ. 33.40 లక్షలు 60 మెచ్యూరిటీ పీరియడ్ – దాదాపు రూ. 34.60 లక్షలు పెట్టుబడిదారుడు 80 ఏళ్లలోపు మరణిస్తే, ఈ మొత్తం మొత్తాన్ని అతని నామినీకి ఇస్తారు. ఈ పథకం ఎందుకు స్పెషల్? చిన్న మొత్తాలను పొదుపు చేయడం ద్వారా పెద్ద మొత్తంలో కావాలనుకునేవారికి ఇది మంచి పథకం. రిస్క్ లేకుండా ఉండాలంటే పోస్టాఫీసు గ్రామ సురక్ష యోజన ఉత్తమం. ఇది బోనస్, రుణం, మంచి రాబడిని అందిస్తుంది. గ్రామాల్లో నివసించే ప్రజలకు కూడా ఇది అద్భుత పథకం.

## రికార్డులు సరిచేసేందుకే వచ్చా: సింగపూర్ పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌లో రెండో రోజు పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఆ దేశ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ టాన్ సీ లెంగ్‌తో భేటీ అయ్యారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై వారు చర్చించారు. రికార్డులు సరిచేసేందుకే సింగపూర్ వచ్చానని మంత్రి టాన్ సీ లెంగ్‌కు సీఎం స్పష్టం చేశారు. సింగపూర్‌పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్‌షిప్ నిర్మించినట్లు తెలిపారు. నవంబరులో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని టాన్ సీ లెంగ్‌ను కోరారు. సింగపూర్‌ను చూసే హైదరాబాద్‌లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని చంద్రబాబు పేర్కొన్నారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీకి చెందిన నిపుణులు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో పనిచేస్తున్నారని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్‌మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటులోనూ భాగస్వామ్యం అవసరమన్నారు. ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించడంలో సహకరించాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ తెలిపారు. గృహ నిర్మాణ రంగంలోనూ ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధమని తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

### షరతులు లేని బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

### మండల వ్యాప్తంగా సచివాలయాల ముందు ఏఐకెఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు

**దేవనకొండ జూలై 28 సూర్య న్యూస్:** కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తూ, బ్యాంకుల నందు షరతులు లేని రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) మండల అధ్యక్షులు ఎర్రగోటి. కందప్ప, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సి. బజారి లు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపు లో భాగంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ మండలంలోని దేవనకొండ, నల్లచెలిమల, వెలమకూరు, కరివేముల, కుంకనూరు, పి. కోటకొండ సచివాలయాల ముందు ఆందోళన నిర్వహించి ఆయా కార్యదర్శులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడచిన కూడా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు ఇవ్వటంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆరోపించారు. కౌలు రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా గ్రామ సభ లు ఏర్పాటు చేసి షరతులు లేకుండా గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు అందజేయాలని వారు తెలిపారు. అదేవిధంగా కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ పథకం డబ్బులు జమ చేయాలని వారు తెలిపారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ రెండు నెలల గడిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్ డబ్బులు, అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని ఇప్పటికైనా రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లచెలిమల శాఖ కార్యదర్శి సి.ఎర్రి స్వామి, కరివేముల శాఖ కార్యదర్శి సి.నరసింహులు, సీపీఐ మండల నాయకులు కృష్ణ, రవికుమార్,భూపేష్,రామంజి, నరేష్, శ్రీనివాసులు, మధు తదితర రైతులు పాల్గొన్నారు.





# మాముళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

### గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

**ఎన్టీఆర్ బ్యూరో జులై 28 సూర్య న్యూస్:** జిల్లా పరిధిలోని పట్టణం మరియు పల్లెలు అనే తేడా లేకుండా ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాల నుంచి బహిరంగంగానే మాముళ్లు వసూలు చేస్తున్నారని మందు బాబులే బాహాటంగా చర్చించుకుంటున్నారు. గ్రామ గ్రామాన బెల్ట్ షాపులుకొన సాగుతున్నా పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. మాగల్లు గ్రామాలలోని బెల్ట్ షాపులకు మద్యం తొర్రగుంటపాడు దుకాణం నుండి మద్యం సరఫరా అవుతున్నా. చోద్యం చూస్తున్నారు తప్ప అధికారులు చర్యలు చేపట్టడం లేదు. బెల్ట్ షాపులపై దాడులు చేస్తున్న సమయంలో ముందే ఎక్సైజ్ కార్యాలయం నుండి బెల్టు షాపులకు సమాచారం తెలిసిపోతుంది. దీంతో బెల్ట్ షాపులోని మధ్యాన్ని దాచివేస్తున్నారు. తూతూ మంత్రంగా దుకాణాల పరిశీలించి అందిన కాడికి మామూలు అందుకోని సిబ్బంది మిన్నకుండిపోతు న్నారనేది నగ్న సత్యం నందిగామనియోజకవర్గంలోని నందిగామ, చందర్లపాడు, కంచికచర్ల వీరులపాడు మండలాలలోని మద్యం దుకాణాల ఎక్కడపడితే అక్కడ జగ్గయ్యపేట నియోజకవర్గం లోని జగ్గయ్యపేట మండలం వత్సవాయి పెనుగంచిప్రోలు మండలాల్లో కూడా విచ్చల వివిధ బెల్ట్ షాపులు బెల్ట్ షాపు నుండి ఎక్సైజ్ అధికారులు అంజన్న కాడికి దోచుకుంటున్నారు అనే విమర్శలు బాటంగానే వినిపిస్తున్నాయి పరిస్థితి యథా ప్రజా తథా రాజా గా ఉంది.అధికారుల నిర్లక్ష్యానికి ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాల్లో ఉండగానే, దుకాణాల వెనుక వైపు మద్యం బాబులు యథేచ్ఛగా మద్యం దుకాణాల వద్ద మద్యం సేవించడానికి అనుమతి అనుమతి లేకపోయినా అక్కడే సేవించినా అధికారులకు తెలిసిన తెలియనట్లు పోతున్నారంటే వారి ముడుపులు వారికి అందుతున్నాయని కాబట్టి ఎలాంటి దాడులు చేయడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు నూతనంగా వచ్చిన మద్యం పాలసీ విధానాలను ప్రభుత్వం ప్రవేశపెడితే ఎలాంటి ఆదేశాలను కాత్ర చేయకుండా బెల్ట్ షాపు నిర్వాహకులు ఇష్టానికి వ్యవహరిస్తున్నారు ప్రభుత్వం ఇచ్చే జీతాలు చలక మామూలు మత్తులో జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా సంబంధం అధికారులు చర్య తీసుకొని అక్రమ బెల్ట్ షాపులపై తనిఖీలు చేయాలని మందు ప్రియులు కోరుకుంటున్నారు.



# ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజాదర్బార్

### పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

**పార్వతీపురం జూలై 28 సూర్య న్యూస్ :** ప్రజలు విన్నవించుకున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు అందించిన వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. ఈ మేరకు పార్వతీపురం నియోజకవర్గం లోని సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలాలతో పాటు పార్వతీపురం మున్సిపాలిటీకి చెందిన పలువురు ప్రజలు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, హౌసింగ్ రుణాలు, తాగునీరు కొళాయిలు, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర సమస్యలపై వినతులు అందించారు. అలాగే సీతానగరం మండలం లచ్చయ్యపేట ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీలో సామాగ్రి పోతుందని,ఈ సామాగ్రికి భద్రత కల్పించాలని ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనునిత్యం నేను ప్రజలకు అందుబాటులో ఉంటానని, మీరు ఇచ్చే ప్రతి సమస్యను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# ముఖ్య మంత్రి గారూ.. ఏనుగుల బారి నుండి రైతులను రక్షించండి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి

**వేంపల్లె జూలై 28 సూర్య న్యూస్ :** గత కొంత కాలంగా ఏనుగుల దాడులు ఎక్కువయ్యాయని, వీటి బారి నుండి ప్రజలను, ప్రత్యేకించి రైతులను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆహారం, నీటి కొరత, గుంపుల మధ్య పోరాటం తదితర కారణాల వల్ల ఏనుగులు అడవులు వదిలి సమీపంలోని గ్రామాల్లోకి వచ్చి పంటపొలాలను తిని, త్రొక్కి నాశనం చేయడమే కాకుండా రైతులను తొక్కి చంపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 జనవరి 18 న చంద్రగిరి మండలం,కందులవారి పల్లె ఉప సర్పంచ్ ,టిడిపి నాయకులు రమేష్ చౌదరిని ఏనుగులు తొక్కి చంపాయి. 2025 ఏప్రిల్ 25 న చిన్న గొట్టి గళ్ళు మండలం చిట్టే చర్ల గ్రామానికి చెందిన సిద్దయ్యను తొక్కి చంపాయి. ఈ నెల 26 వ తేదీ శనివారం చిత్తూరు జిల్లా, సోమల మండలం, దిగువ కొత్తూరు గ్రామానికి చెందిన రామ కృష్ణ రాజు అనే రైతును పొలం వద్ద ఏనుగులు తొక్కి చంపాయి. చిత్తూరు, అన్నమయ్య, విజయ నగరం జిల్లాలలో ఏనుగుల దాడులు ఎక్కువయ్యాయని, ఇటీవలి కాలంలోనే దాదాపు 30 మంది చనిపోయారు. 300 ఎకరాలలో పంట ధ్వంసమైంది. రైతులకు కంటి మీద కునుకు లేదు. కర్ణాటకకు పోయి పవన్ కల్యాణ్ తెచ్చిన కుంకీ ఏనుగులు ఏమయ్యాయో తెలియడం లేదు. స్వర్ణాంధ్ర, వికసిత ఆంధ్ర సంగతి దేవుడెరుగు,ముందు ఏనుగుల బారి నుండి రైతులను, ప్రజలను కాపాడాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.



### పోస్టర్లు విడుదల చేసిన...

# విద్యార్థి సంఘం నాయకులు

**హిందూపురం జూలై 28సూర్య న్యూస్:** స్థానిక పట్టణం లోనీ బి సి కళాశాల వసతిగృహం లో పోస్టర్ లు విడుదల చేశారు.ఆగస్టు4,5,6 తేదీలలో నంద్యాల నగరంలో జరుగు పీ డీ ఎస్ యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం నంద్యాల నగరంలో జెకె ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ, కాసాయికరణ చేయడానికి సిద్ధమైందని అన్నారు. విదేశీ విశ్వవిద్యాలయంలను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో 19,20 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యువగలం పాదయాత్రలో విద్యారంగానికి ఇచ్చినటువంటి హామీలు నారా లోకేష్ గారు తక్షణమే అమలు చేయాలని అన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77ను ఎప్పుడు రద్దు చేస్తావో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ధరలు అనుగుణంగా మేస్ కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నంద్యాల నగరంలో జరుగు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి ,జిల్లా సహాయ కార్యదర్శి భగత్ పట్టణ నాయకులు అనుదీప్, మహేష్ ,సుధీర్, మోమిన్, భాష ,నాజీర్, రాజు, పాల్గొన్నారు.



# కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**హొళగుంద జూలై 28 సూర్య న్యూస్:** రాష్ట్ర మంత్రివర్గంలో నూర్ భాషు దూదేకుల సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల ఆ సంఘం మండల అధ్యక్షులు టిడిపి.సాయిభేష్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది నూర్ భాష దూదేకుల కులస్తులు ఉన్నారని, నూర్భషా కార్పొ రేషన్కు రూ.100 కోట్లు కేటాయిస్తామని ప్రభుత్వము చెప్పిందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల టిడిపి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్కు,ఐటీ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘం నాయకులు కరూరు పీరణ్ణ,మెదెహాళ్ పీరాసాబ్,బేల్దార్ హుసేన్ పీర,ప్లాట్ మౌలా సాబ్,షేక్షావలి,ఛిణిగి,తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.



### చింత మోహన్ ను కలిసిన

# మాల మహానాడు

**విడవలూరు జూలై 28 సూర్య న్యూస్ :** మాల మహానాడు మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుల్లిబిల్లి .అశోక్ బాబు ఆదేశాల మేరకు సోమవారం నెల్లూరులో మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ చింత మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సి వర్గీకరణ మరియు కుప్పం నుండి ఇచ్చాపురం వరకు జరుగు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర గురించి వారు ఆయనతో మాట్లాడారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ కి రాష్ట్ర అధ్యక్షులు షర్మిల కి తెలియపరిచినాను అని వారికి చెప్పారు. యాత్రలో తాను కూడా పాల్గొంటానని చెప్పినారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బల్లి. వెంకయ్య ఉద్యోగ సంఘాల నేతలు కట్టేటి మోహనకృష్ణ, నేతగాని హరి, మాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు మిత్రా, మాల ఐక్యవేదిక అధ్యక్షుడు సర్వేపల్లి. సద్విన్ ,నరసింహులు ,ఆరవ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.




# దసరాల్లో సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యత

### సెప్టెంబర్ 22 నుంచి దసరా మహోత్సవాలు...11రోజుల పాటు వైభవంగా ఉత్సవాల నిర్వహణ

### చిన్నారులకు, చంటి పిల్లల తల్లులకు, దివ్యాంగులకు వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు...ఆలయ ఈవో వీకే శీనానాయక్

**విజయవాడ జులై 28 సూర్య న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వీకే శీనానాయక్ తెలిపారు.సెప్టెంబర్ 22 నుంచి ఇంద్రకీలాద్రిపై నిర్వహించనున్న దసరా మహోత్సవాల నిర్వహణపై సోమవారం ఉదయం కార్యనిర్వహణ అధికారి వీకే శీనానాయక్, వైదిక కమిటీ సభ్యులు, వేదపండితులతో కలిసి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలకు సంబంధించి శుభ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. అనంతరం ఈవో మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర దసరా మహోత్సవాలను సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించాలని వైదిక కమిటీ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. దసరా మహోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశవిదేశాల నుంచి పెద్దఎత్తున భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివస్తారన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా సాధారణ భక్తులకు అమ్మవారి దర్శనం త్వరితగతిన జరిగేలా ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని, ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్, ఇతర ఉన్నతాధికారుల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకొని దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివ ప్రసాద్ శర్మ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు 11 రోజులపాటు 11 అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తారన్నా రు. 22వ తేదీన ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంతో దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయని.. 23వ తేదీన శ్రీ గాయత్రీ దేవి, 24వ తేదీన శ్రీ అన్నపూర్ణాదేవి, 25వ తేదీన శ్రీ కాత్యాయని దేవి, 26వ తేదీన శ్రీ మహాలక్ష్మీ దేవి, 27వ తేదీన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, 28వ తేదీన శ్రీమహా చండీ దేవి, 29వ తేదీన మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతీ దేవి, 30వ తేదీన శ్రీ దుర్గాదేవి, అక్టోబర్ 1న శ్రీ మహిషాసురమర్దినీ దేవి, అక్టోబర్ 2న విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తారని వివరించారు.





మూలా నక్షత్రం రోజున రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. అక్టోబర్ 2వ తేదీన విజయదశమి రోజున ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం పవిత్ర కృష్ణా నదిలో తెప్పోత్సవం జరుగుతుందన్నారు. ఏటా మాదిరిగానే అర్చక సభలు, వేద సభలు నిర్వహిస్తామని, ప్రతిరోజు నగరోత్సవం జరుగుతాయని శివ ప్రసాద్ శర్మ వివరించారు. మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు వైదిక కమిటీ సభ్యులు ఎల్.దుర్గా ప్రసాద్ వైదిక కమిటీ సభ్యులు చింతపల్లి ఆంజనేయ ఘనాపాటి, వి ఎస్ మహర్షి ఘనాపాటి వేద పండితులు వైది కమిటీ సభ్యులు, అర్చకులు శ్రీధర్ శర్మ ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఇరువురు, ఎఈఓ లు వివిధ విభాగాల పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 29 జూలై, 2025

# పేదల అభ్యున్నతికి కృషి

### జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్

**విజయవాడ జులై 28 సూర్య న్యూస్:** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో సుమారు రూ 40 వేలు విలువజేసే బండ్లను అడ్డూరి శ్రీరామ్,ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి వారికి అందించారు.56 వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేటకు చెందిన అత్తులూరు రామ్మోహన్ రావు టిఫిన్ సెంటర్ నడుపుతూ జీవనోపాధి సాగిస్తునాడు నిరుపేద ఐన రామ్మోహన్ రావు కు టిఫిన్ బండి అందజేయాలని 56 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నున్న కృష్ణ ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేయగా టిఫిన్ బండిని అందజేశారు .అదేవిధంగా 51 వ డివిజన్ నెహ్రూ బొమ్మ సెంటర్ కు చెందిన పోలవరపు చంద్రమ్మ కు తోపుడు బండిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అందులో భాగంగానే చిరు వ్యాపారులను ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ఈ తోపుడుబండ్లను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. చిరు వ్యాపారస్తులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎల్లప్పుడూ అండగా ఉంటారని అడ్డూరి శ్రీరామ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు నున్న కృష్ణ, లవిన్ బాబు, ఏలూరి సాయి శరత్, వల్లూరు మధుసూదన రావు, రేగళ్ల లక్ష్మణరావు, అలుగుండ్ల సుబ్బారెడ్డి, వేవిన నాగరాజు,మంగళపురి మహేష్ , గాయత్రి ,విజయకుమారి, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



### భవన నిర్మాణ కార్మిక సంఘం...

# సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**చింతలపూడి జూలై 28 సూర్య న్యూస్ :** భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని కోరుతూ చింతలపూడి తహసిల్దార్ కి వినతిపత్రం సమర్పించిన బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చేపలి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సంక్షేమ బోర్డు లో ఉన్న వేలాది రూపాయలను ఇతర పథకాలకు ఉపయోగిస్తున్నారు తప్ప కార్మికులకు ఉపయోగించడం లేదని, సంక్షేమ బోర్డు లో ఉన్న డబ్బులను కార్మికుల శ్రేయస్సు కొరకు ఉపయోగించడం కోసం సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో జూపూడి వసంత,ఎస్కే సుభాని, చంద్రు కృష్ణ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు ఉన్నారు.



# ఘనంగా నాగులచవితి పర్వదిన వేడుకలు

### సుబ్రమణ్యం స్వామి ఆలయ వంశపారంపర అర్చకులు శేషగిరి స్వామి

**వేంపల్లె జూలై 28 సూర్య న్యూస్:** నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వేంపల్లె పట్టణం కడప రోడ్డులోని శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి చేరుకోవడం ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన పరిసర ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. కొంతమంది వ్రతం తీసుకుని ఉపవాసంతో పూజలు నిర్వహించగా, మరికొంతమంది నాగదేవతలకు పంచామృత అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధి సింగనమల. సాంబశివుడు భక్తుల కోసం ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించారు. భక్తుల సందర్శనతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిపోయాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకూ అందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగ ఉత్సాహాన్ని ఆస్వాదించారు. నాగులచవితి సందర్భంగా జరిగే ఈ పూజల ద్వారా కుటుంబంలో శాంతి, ఐశ్వర్యం నెలకొంటుందని భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆలయ వంశపారంపర అర్చకులు శేషగిరి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



### గర్ల్స్ కళశాల వసతి గృహాలకు...

# సొంత భవనాలు నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ

**మహబూబాబాద్ జూలై 28 సూర్య న్యూస్:** జిల్లాలోని గర్ల్స్ కళాశాల హాస్టల్లకు సొంత భావనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తొర్రూర్ మండల కేంద్రంలో జరిగిన గర్ల్స్ సబ్ కమిటీ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడుతూ.... మహబూబాబాద్ జిల్లాలో ని గర్ల్స్ హాస్టల్లో సరైన సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో గర్ల్స్ హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీల పట్ల అత్యాచారాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూర్ సోషల్ వెల్ఫేర్ గురుకులంలో సరైన భోజనం పెట్టకపోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా మారింది అని విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అత్యాచారాలు జరుగుతున్న,అధికార బలంతో విషయాన్ని బయటకు రానివ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ నాయకురాలు మన్నూరి నిక్షిప్త,రెబెల్లి శృతి ,సాన్య, జాస్మీన్ వనజ,శైలజ, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

### మున్సిపల్ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలి

**పార్వతీపురం జూలై 28 సూర్య న్యూస్ :** వారంలో ఒకరోజు జరగబోయే గ్రీవెన్స్ కు ప్రజలు వివిధ రకాల సమస్యలపై వినతులు అందిస్తారని, అటువంటి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా మున్సిపల్ అధికారులు పనిచేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే విజయ్ చంద్రకు మున్సిపాలిటీలోని కొన్ని సమస్యలపై వినతులు అందాయి. ఈ విషయంపై స్పందించిన ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో సంబంధిత అధికారులను వచ్చిన వినతలపై ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే మీరు తక్షణమే పరిష్కరించాలి తప్ప ఆ సమస్యను నా వరకు వచ్చే విధంగా చేయకూడదని మున్సిపల్ సిబ్బందిపై ఆయన మండిపడ్డారు. ఇకపై మున్సిపాలిటీలోని చిన్న చిన్న సమస్యలు నా వరకు వస్తే మీపై శాఖా పరమైన చర్యలు తప్పవని మున్సిపల్ సిబ్బందిని ఎమ్మెల్యే హెచ్చరించారు.





### నిబంధనలు పాటించని వాహనాలను

# సీజ్ చేయాలి

### జాయింట్ కలెక్టర్ శోభిక కి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి

**పార్వతీపురం జూలై 28 సూర్య న్యూస్:** ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా స్కూల్స్ మరియు కాలేజీలు సంఖ్యకు మించి విద్యార్థులను ఎక్కించి నడుపుతున్న వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరారు. నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేయాలని కోరారు.చాలా వాహనాలలో పరిమితికి మించి విద్యార్థులని ఎక్కిస్తున్నారని,దీని వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.గత ఏడాది మద్యం సేవించి విద్యార్థులు ఎక్కిన వాహనాలు నడపడం వలన,చాలా ప్రమాదాలు జరిగాయి అన్నారు.బస్సుల ఫిట్నెస్ లు పై పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని కోరారు.మద్యం సేవించి వాహనాల నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రమాదాల నివారించేందుకు ప్రత్యేక డ్రైవ్ లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ, చరణ్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



### స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ

# వామపక్షాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**చింతలపూడి జూలై 28 సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్త పిలుపులోభాగంగా చింతలపూడి పాత బస్టాండ్ నందు సిపిఐ, సిపిఎం,ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పి. పాండురంగారావు సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు మాట్లాడుతూ విద్యుత్ బారాలను ప్రజలపై మోపుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు విధానానికి వ్యతిరేకంగా ఆగస్టు 5,వ తేదీ విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.దీనికి వ్యతిరేకంగా ప్రజలను సమాయత్తం చేయడం కోసం సంతకాల సేకరణ చేపట్టామని, దాన్లో భాగంగా ఈరోజు చింతలపూడి పాత బస్టాండ్ నందు ప్రారంభించిన సంతకాల సేకరణ నాలుగు రోజులు పాటు జరుగుతుందని, ప్రజలంతా సమయతమై ఆగస్టు 5,వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా నాయకులు సర్వేశ్వరరావు, సిపిఎం నాయకులు ఆర్ వి సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి. సత్యనారాయణ,పి. జోషి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య, కౌలు రైతు సంఘం జిల్లాకార్యదర్శి దంతా కృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్కే కాలేషా, తాడిగడప మాణిక్యాలరావు,సిపిఐ నాయకులు మార్తా లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.



# అటెండర్ శాలుమియా మృతి

**సి.బెళగల్ జులై 28 సూర్య న్యూస్ :** మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న శాలుమియా సోమావారం మధ్యాహ్నం సుమారు 3:45 నిముషాలకు అతని స్వగ్రామం అయినా గూడూరులోని తన నివాసంలో లో బీపీ వలన మరణించినట్లు తన కుమారుడు వలి మండల కార్యాలయానికి ఫోన్ ద్వారా తెలిపారు. మృతునికి భార్య జైథున్ బీ, కుమారుడు వలి, ఒక కుమార్తె కలరు. అటెండర్ శాలుమియాకు ఇంకా 15 సంవత్సరాల సర్వీస్ ఉన్నట్లు, మండల కార్యాలయంలో చాలా చురుకుగా పని చేసే వాడని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తెలిపారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### ఎస్ఐ తిరుపాల్ నాయక్

**వేంపల్లె జూలై 28 సూర్య న్యూస్ :** సరైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న టిప్పర్ ను వేంపల్లి పట్టణం లోని హనుమాన్ జంక్షన్ వద్ద ఎస్ఐ తిరుపాల్ నాయక్ పట్టుకున్నారు. టిప్పర్ లో తరలిస్తున్న ఇసుకకు సంబంధించి అనుమతులు లేకపోవడంతో టిప్పర్ ను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఐ ముల్లా సుబహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### శోభాయమానంగా బిజెపి శోభాయాత్ర...

# కాషాయమయమైన పద్మావతి నగర్

### వేలాది మందిగా నాయకులు,కార్యకర్తల మధ్య శోభా యాత్ర

### భారత మాతకు జై...నరేంద్ర మోదీ నాయకత్వం వేదికల్లో అంటూ నినాదాలు

**నంద్యాల జూలై 28 సూర్య న్యూస్:**







నవ నందుల కోటకు నిలయమైన నంద్యాల కాషాయ మయం అయింది. నంద్యాలలో బిజెపి కార్యకర్తలు,నాయకులు ఇంత మంది ఉన్నారా అని ఔరా అనిపించారు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరైన బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు సత్తా చాటుకున్నారు. బిజెపి జోష్ నంద్యాలలో చూస్తుంటే గతంలో దేశ ప్రదానులను అందించిన సమయంలో ప్రపంచదేశాలు, దేశంలో అన్ని ప్రాంతాల ప్రజలు నంద్యాల గురించి చర్చించుకునే విధంగా రికార్డు సృష్టించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ లోని నంద్యాలలో జరిగిన శోభా యాత్ర సైతం అలాంటి రికార్డు సృష్టించడం అతిశయోక్తి లేదనిపించే రీతిలో సాగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ ఎన్నికైన తర్వాత స్థానిక సంస్థల్లో బూతు స్థాయి కార్యకర్త నుంచి పై స్థాయి కార్యకర్తలను బలోపేతం చేయడానికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పర్యటనలో భాగంగా నంద్యాలకు చేరుకున్నారు.అనతి కాలంలోనే సాధారణ కార్యకర్తగా బిజెపి పార్టీలో చేరి అంచెలంచెలుగా బిజెపి జిల్లా అధ్యక్షులు అయిన అభిరుచి మధు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శోభా యాత్రకు రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ రాకతో కార్యకర్తల్లో ఊపునిచ్చింది.ఈ నేపథ్యంలో పద్మావతి నగర్ నుంచి శోభా యాత్ర ను అతిరధ బిజెపి నాయకులతో మొదలైంది.జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నుంచి భారీగా నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.నాగుల చవితి పండుగనా, బిజెపి కార్యకర్తల పండుగనా అన్న రీతిలో కొనసాగింది.ర్యాలీ ప్రారంభంలో భారత మాతకు జై,జై శ్రీరామ్,దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి ,అభిరుచి మధు నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలు మారుమ్రోగయి.శోభా యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.కార్యకర్తల్లో జోష్ నింపేందుకు రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ డప్పు కొట్టి జోష్ నింపారు.వారి ముందు ఒంటెలపై ,అశ్వాలు( గుర్రాలు) పై స్వారీ చేస్తూ ,శ్రీ రాముని వేషధారణలు,హరిదాసులు కీర్తనలు,సి రాముడు వేష ధారణలత్ టపాసుల మోతలు,డప్పు ,విద్యల మధ్య చెక్క భజనలు,కోలాటాలు,జన పాస్ గీతలతో సాగుతూ కాసేపు కొబ్బరి బొండం సేవించి ముందుకుసాగారు.భారీ బందోబస్తు మధ్య మున్సిపల్ కార్యాలయం మీదుగా దాదాపు గంట పాటు పెద్ద సంఖ్యలో శోభా యాత్ర సాగింది.కార్యకర్తలు జోష్ మధ్య సౌజన్య కన్వెన్షన్ వద్దకు చేరుకుంది.జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వారు గజమాలలతో ఘన స్వాగతం పలికారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డిని కలిసిన
# జనసేన పార్టీ నాయకులు

**ప్రొద్దుటూరు జులై 28 సూర్య న్యూస్ :** ఇటీవల హార్ట్ ఆపరేషన్ చేయించుకుని వచ్చిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ని రాధా నగర్ లోని ఆయన నివాసంలో జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ కలిసి ఆరోగ్య స్థితి గతులను తెలుసుకున్నారు. అనంతరం అయనమాట్లాడుతూ శాసనసభ్యులు నంద్యాల వరద రాజుల రెడ్డి విలువలతో కూడిన రాజకీయం చేసే గొప్ప వ్యక్తి అని, పేదల పక్షాపతి అయినా వరదరాజుల రెడ్డి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతముగా ఉండాలని నియోజకవర్గంలోని ప్రజలకు అయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.జనసైనికులు హరీష్, కేశవ్, నాగరాజు తదితరులు కలిశారు.



### జాతీయ నాయకుల, సామజిక వేత్తల
# చిత్ర పటాలను బహుకరణ

**యంపిపీఎస్ నర్సతండా పాఠశాలలో పంపిణీ చేసిన విల్ పవర్ యూత్**

**మహబూబాబాద్ జూలై 28 సూర్య న్యూస్:** జిల్లా లోని బయ్యారం మండలం, నర్సతండా గ్రామంలో విల్ ల్ పవర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నాయకుల మరియు సామాజిక వేత్తల చిత్రపటాలను బహుకరించడం జరిగింది. విల్ పవర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మంగునాథ్ రాథోడ్ పిల్లలను ఉద్దేశించి,మాట్లాడుతూ పిల్లలు బాగా చదివి ప్రయోజకులు అవ్వాలని జీవితంలో ఎంత పెద్ద స్థాయికి ఎదిగిన ఒదిగి ఉండాలని, జన్మనిచ్చిన అమ్మ నాన్నలను, మరియు విద్య నేర్పిన గురువులను ఎప్పటికీ మరవకూడదని సందేశాన్ని ఇచ్చారు. ఉపాధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ.... మాకు చిన్నప్పుడు మీలాగా చెప్పే గురువులు లేరని, పిల్లలు మీరు చాలా అదృష్టవంతులు మీకు చాలా బాగా చెప్పే ఉపాధ్యాయులు ఉన్నారని, ఉపాధ్యాయులను మీరు చాలా చక్కగా వినియోగించుకోవాలి తెలియజేశారు. కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ... మీరు బాగా చదివి మంచి స్థాయిలో ఉండాలని, మా అసోసియేషన్ తరపున సహాయ సహాకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భావ్ సింగ్, అరుణ్ కుమార్, అంగన్వాడి మేడమ్ సుమిత్ర, అశ వర్కర్ కాంతి, గ్రామ కార్యదర్శి శాంత కుమారి, గ్రామ సిబ్బంది హరి పవన్, విల్ పవర్ యూత్ అసోసియేషన్ సభ్యులు మంగునాథ్ రాథోడ్ , గణేష్,సురేష్, సాయి కుమార్ , శ్రీకాంత్, నరేష్, విజయ్, సుమన్, మంగిలాల్, రాజ్ కుమార్, సాయి నెహ్రూ అతిథులు పాల్గొన్నారు.



# మీ ఆగడాలను ఇక సహించేది లేదు

**మండలక్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్...జంగావాండ్లపల్లి దారుణలపై ఫైర్**

**చిన్నగొట్టిగల్లు జూలై 28 సూర్య న్యూస్** గత ప్రభుత్వంలో చేసిన ఆగడాలు మాదిరిగా ఇప్పుడున్న కూటమి ప్రభుత్వంలో చేస్తే సహించేది లేదని జంగావాండ్లపల్లి వైయస్సార్సీపి నాయకులను టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ హెచ్చరించారు. సోమవారం చిన్నగొట్టిగల్లు మండలం,స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంగావాండ్ల పల్లి పంచాయతీలో జరుగుతున్న దారుణాలపై కొట్టే శివ కుమార్ మాట్లాడారు. జంగా వాండ్లపల్లి పంచాయతీలో ఆవులు మేస్తున్న పొలాల వద్ద జరిగిన ఘర్షణలో అంగవైకల్యం కలిగిన భరత్ రెడ్డి పై దాడి చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన హరినాథ్ రెడ్డి, బాలకృష్ణారెడ్డిలు పై పోలీసులు విచారించి కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసును అక్రమ కేసు అంటూ పోలీస్లు పైన టిడిపి నాయకులపై విమర్శలు చేసిన వైస్సార్సీపీకి చెందిన దినపత్రికలో వచ్చిన వార్త పై కొట్టే శివకుమార్ ఘాటుగా స్పందించి మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి పై దాడులు చేయించి తిరిగి అతనినే జైలుకు పంపిన ఘనత మీది కాదా? అని అన్నారు. ముత్తం బాలకృష్ణను ఫారెస్ట్ కేసులో ఇరికించింది మీరు కాదా?, చినిగేపల్లి కి చెందిన ప్రతాప్ రెడ్డి పై అక్రమ ఎర్రచందనం, భూ తగాదాలతోను,మహిళా వాలంటీర్ను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులతో అతనిని జైలుకు పంపినది మీరు కాదా?, 2020 ఆగస్టు లో రామ్మోహన్ సుబ్రహ్మణ్యం రామచంద్ర చంద్రబాబు, చైతన్య, యోగేష్ లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన ఘనత మీది కాదా? ఆఖరికి గంగమ్మ చెరువును కూడా వదలకుండా 3.85ఎకరాలను గుడి పేరుతో ఆక్రమించుకుని అక్రమ కట్టడాల నిర్మించింది మీరు కాదా? అని ప్రశ్నలతో విమర్శించారు. మీ స్వార్ధ రాజకీయాల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని ఆయన హితువు పలికారు.వైస్సార్సీపీ నాయకులు చెప్పే నీతులు దెయ్యాలకు వేదాలు వల్లించినట్లుందని, ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులను విమర్శించడం మానుకోవాలన్నారు.



# లిటిల్ ఛాంపియన్స్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**మిర్యాలగూడ జులై 28 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ గాంధీ స్టేడియం నందు పాఠశాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం ఘనంగా జరిగాయి.ఈ యొక్క టోర్నమెంట్ ఎస్ పి ఆర్ స్కూల్,కాకతీయ స్కూల్స్ మధ్యలో మ్యాచిని టాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.ఈ ఒక్క కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ క్రీడలు దేహదారుధ్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని, కమ్యూనికేషన్ స్కిల్స్ ని పెంచుతాయని దీనివల్ల పిల్లలు సమాజంలో అన్ని రకాలుగా గుర్తించబడతారు, లౌకిక భావాన్ని పెంచుతాయి అన్నారు.ఇరుజట్లకు క్రీడా స్ఫూర్తితో, క్రమశిక్షణతో మసులుకోవాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో యంగ్ క్రికెటర్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ఎస్పి శ్రీనివాస్,ఆడబత్ అశోక్, జిమ్ రవి,అతీఫ్,నిర్వాహకులు మాయిద్, తదితరులు పాల్గొన్నారు.





# నగరంలో సమర్ధవంతంగా తాగునీటి సరఫరా నిర్వహణ

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించటమే అందుకు నిదర్శనం...ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

**ఎన్టీఆర్ బ్యూరో జులై 28 సూర్య న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో విజయవాడ నగరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం, ముఖ్యంగా స్వచ్ఛ్ భారత్ మిషన్ ద్వారా విజయవాడలో తాగునీటి నీటి సరఫరా నిర్వహణలో తీసుకుంటున్న ప్రయోగాత్మక చర్యలను గుర్తించి ప్రశంసించటం మనందరికీ గర్వకారణం అని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.విజయవాడకు చెందిన పౌరుడిగా, అలాగే విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా విజయవాడ నగరానికి ఇచ్చిన గుర్తింపునకు ప్రధాని నరేంద్ర మోదీకి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కృతజ్ఞతలు తెలిపారు. శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలే లక్ష్యంగా పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాల నిబద్ధతకు ఇది అద్దం పడుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు నగరంలో మంచినీటి సరఫరా నిర్వహణ సాక్షాత్తు దేశ ప్రధాని మోదీ మనస్సు గెలుచుకోవడం గర్వకరణంగా ఉందని,16 లక్షల మంది జనాభా కలిగిన నగరానికి మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు సురక్షితమైన మంచినీటిని అందిస్తున్నారని, నీరు వృథా కాకుండా సమర్ధవంతమైన 'స్కాడా' వంటి అత్యాధునిక సాంకేతిక విధానాన్ని కూడా కార్పొరేషన్ అనుసరిస్తుందని ఎంపీ స్పష్టం చేశారు.వాటర్ ఆడిటింగ్ జరపుతూ ముఖ్య నిర్ణయాలను తీసుకుంటున్నారని, నాణ్యమైన నీటి కోసం అధునాతన ల్యాబ్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తూ స్వచ్ఛమైన నీటిని నగరవాసులతో పాటు 30 శాతం నివాసం ఉంటున్న కొండ ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా అందిస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. నగరవాసుల అవసరాల మేరకు సమర్ధవంతంగా తాగునీటి సరఫరా చేస్తున్న వి.ఎం.సి కమిషనర్ ధ్యానచంద్ర తోపాటు నీటి సరఫరా విభాగం అధికారులు సిబ్బందికి ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు.




### ర్యాలీ, టోర్నమెంట్ ఏర్పాట్లను
# పరిశీలించిన జేసీ మీనా

**కాకినాడ బ్యూరో జూలై 28సూర్య న్యూస్:** కాకినాడ క్రీడా మైదానం వేదికగా ఆగస్టు 3 నుంచి 20 వరకు ఆర్మీ నియామక ర్యాలీ, 1 నుంచి 12వ తేదీ వరకు జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్ పోటీల ఏర్పాట్లను సోమవారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పరిశీలించారు. రెవెన్యూ, ఆర్మీ, కాకినాడ నగరపాలక సంస్థ, క్రీడా అభివృద్ధి, హాకీ ఆంధ్రప్రదేశ్ అధికారులతో ఏర్పాట్లపై జేసీ చర్చించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ కాకినాడ జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ రెండు కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, క్రీడాకారులు వసతి, భోజనం ఇతర సదుపాయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ఈ నెల 30 నాటికి ఏర్పాట్లు పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జేసీ వెంట డీఆర్వో ఎస్ వెంకటరావు, ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ నగర పాలక సంస్థ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, డీఎస్డీవో బి శ్రీనివాస కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫిర్మేషన్ ఇంజనీర్ సీహెచ్ బాబురావు, ఆర్మీ అధికారులు, హాకీ ఆంధ్ర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**నందవరం జులై 28 సూర్య న్యూస్ :** కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, మండల కార్యదర్శి గిడ్డయ్య ,అన్నారు.సోమవారం నందవరంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సచివాలయం 1 పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడచిన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు బ్యాంకు రుణాలు ఇవ్వటంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని అందువల్ల కౌలు రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా గ్రామ సభలు ఏర్పాటు చేసి షరతులు లేకుండా గుర్తింపు కార్డు లు బ్యాంకు రుణాలు అందజేయాలని వారు తెలిపారు అదేవిధంగా కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం పీఎం కిసాన్ పథకం డబ్బులు జమ చేయాలని వారు తెలిపారు ఇప్పటికే ఖరీఫ్ సీజన్ రెండు నెలల గడిచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్ డబ్బులు అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని ఇప్పటికైనా రైతుల బ్యాంక్ ఖాతాలో జమచేయాలని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో మునిస్వామి,ఈరన్న, నరసింహులు ,ఆంజనేయ ,రామలింగడు , తదితరులు పాల్గొన్నారు.




# ఉదారత కనబరుస్తున్న పోలీస్ కృష్ణమూర్తి

**పార్వతీపురం జూలై 28 సూర్య న్యూస్ :** భారతరత్న,మాజీ రాష్ట్రపతి,డా. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న వృద్ధ మిత్ర కోఆర్డినేటర్, కొమిరి కృష్ణమూర్తి.. విజయనగరం జిల్లా, వంగర మండలం, రాజుల గుమడ గ్రామంలోని పేద మహిళలకు, వృద్ధులకు, దివ్యాంగులకు చీరలు, రగ్గులు, పంచిలు, తువ్వాల్లు, ఫలాలు గ్రామ పెద్దలు ఆలుబిల్లి. అప్పలనాయుడు సుదర్శనరావు, వెంకట నాయుడు, పార్ధసారథి, వంశీ వర్ధన్, గోపాలనాయుడు, బొత్స గణపతి, గడగమ్మ నాగేశ్వర రావు సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా పెద్దలు కృష్ణమూర్తి ని దుస్సాలువా కప్పి సన్మానించారు. మీ సేవలు నిస్వార్ధమైనవని కొనియాడారు.





### హెడ్ నర్స్ ఎన్. వసంత కుమారి సేవలు
# అభినందనీయం

**కర్నూలు జులై 28సూర్య న్యూస్ :** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో హెడ్ నర్స్ గా విధులు నిర్వహిస్తు ఈ నెలలో పదవి విరమణ తీసుకుంటున్న వసంతకుమారి సేవలు అభినందనీయమని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం జి.జి.హెచ్ లోని కార్డియాలజీ విభాగంలో మొత్తం 38 సర్వీసులో 30 ఏళ్లుగా ఒకే విభాగంలో వసంతకుమారి సేవలందించడం అంటే అభినందించ దగ్గ విషయమని అందరికీ అనుకూలంగా డిపార్ట్మెంట్లో ఏర్పాట్లు , రోగులకు అందాల్సిన సేవల విషయం లో కూడా సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకున్నారని వీరి సర్వీసులో ఎన్నో వందల మంది వైద్యుల మన్ననలను పొందారని ఆమెను అభినందించారు.. అనంతరం శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, కార్డియాలజీ టెక్నీషియన్ రమేష్, శివుడు,స్టాఫ్ మంజుల, ఈసీజీ టెక్నీషియన్ తిరుమలరాజు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయం కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం

**తోటపల్లి ఇన్ఫిల్ట్రేషన్ బావులను పరిశీలించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**

**పార్వతీపురం జూలై 28 సూర్య న్యూస్ :** దశాబ్దాలుగా తాగునీటి కోసం మన పార్వతీపురం మున్సిపాలిటీలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిందేనని,ఈ ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి సరఫరా అందించడమే మా ప్రభుత్వం లక్ష్యమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గరుగుబిల్లి మండలం తోటపల్లి నాగావళి పరివాహక ప్రాంత నుంచి పార్వతీపురం మున్సిపాలిటీకి సరఫరా జరగబోయే ఇన్ఫిల్ట్రేషన్ బావులను ఈ మేరకు సోమవారం సాయంత్రం మున్సిపల్ అధికారులతో కలసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో ఈ తాగునీటి విషయంపై ఎవరు పట్టించుకోలేదని, ఈ కారణం వల్లే ప్రజలు తాగునీటి ఇబ్బందులు అనేకంగా ఎదుర్కొన్నారన్నారు. 40 ఏళ్ల క్రితం స్థాపించిన తోటపల్లి ప్రాజెక్టు పరిస్థితి ఒకటైతే ఇప్పుడున్న పరిస్థితి ఒక ఎత్తు అని, గత వైసిపి పాలకులు ఈ ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించారని,ఈ కూటమి ప్రభుత్వం హయాంలో పార్వతీపురం పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూసే బాధ్యత వహిస్తున్నామన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో పాపానికి కూడా ఎవరు చూడడానికి రాలేదని, ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో నేను మూడుసార్లు వచ్చి చూశానని, ఇక్కడ పరిస్థితులపై అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే పార్వతీపురం పట్టణ తాగునీటి సమస్య పరిష్కారం జరుగుతుందని అన్నారు. ప్రజలకు తాగునీటి విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, దీనికి సంబంధించి నిధులు కూడా మంజూరయ్యే విధంగా కృషి చేయడం జరిగిందని అన్నారు. త్వరలోనే తాగునీటి సమస్య పరిష్కారం జరుగు తుందని, ప్రజలు దిగులు చెందొద్దని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్, డిఈ, ఏఈ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం ప్రకాష్ నారాయణ (జయబాబు ) టిడిపి పట్న అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, కౌన్సిలర్స్ కోరాడ నారాయణరావు, మంతిన రవికుమార్, మజ్జి చంటి, చిన్నం నాయుడు టిడిపి నాయకులు కోలా మధుసూధన రావు, మజ్జి వెంకటేష్,వలి రెడ్డి జగదీష్, రామరావు, సూర్యనారాయణ పలువురు కౌన్సి ల్ సభ్యులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 29 జూలై, 2025

### స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయకపోతే మరో

## బషీర్బాగ్ పోరాటం తప్పదు-సీపీఐ

**తొండూరు జూలై 28సూర్య న్యూస్ :** స్మార్ట్ మీటర్ల పేరుతో అంబానీ, ఆదాని అక్రమార్జనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ వైఖరి ప్రజా వ్యతిరేక విధానం అని స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, ఆరోపించారు అధికారంలో లేనప్పుడు గత ప్రభుత్వం పైన చంద్రబాబు, లోకేష్ స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టండి పిలుపునిచ్చి ఇవాళ మోడీ ప్రభుత్వానికి, అంబానీ, అదానిలకు లొంగిపోయి రాజకీయ అవసరాల కోసం ప్రజల పైన కోట్ల రూపాయల భారాన్ని మోపుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా సేకి ఒప్పందం ద్వారా జగన్ సర్కార్ 1750 కోట్ల రూపాయలు అక్రమాలకు పాల్పడిందని ఆరోపించిన ప్రస్తుత పాలకులు అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దాటినప్పటికీ ఎలాంటి చర్యలు లేకుండా నిమ్మకు నీరక్కినట్టు వ్యవహరిస్తుందని ఆ అక్రమార్జనపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలను పెంచితే ప్రజలను దోచుకుంటుంది అని ఆరోపించిన ప్రస్తుత పాలకులు అధికారంలోకి వచ్చినా ఈ 13 మాసాలలో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల పైన దాదాపు 15426 కోట్ల రూపాయల భారాన్ని మోపిందని తెలియజేశారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోకపోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాదు నగరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా జరిగిన బషీర్బాగ్ పోరాటం వామపక్షాల, ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో మరొక్కసారి పునరావృతం అవుతుందని హెచ్చరించారు సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా నాయకులు ఈశ్వరయ్య, అమీర్, తదితరులు పాల్గొన్నారు.




### మంత్రాలయంలో తుంగభద్ర నదీ తీరాన్ని పరిశీలించిన

## ఎమ్మార్వో, ఎస్ ఐ శివాంజల్

**మంత్రాలయం జూలై 28 సూర్య న్యూస్ :** మంత్రాలయంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నదీ తీరాన్ని ఎస్ ఐ శివాంజల్ తో కలిసి ఎమ్మార్వో రమాదేవి పరిశీలించారు. ఎగువన కర్ణాటక హొస్పేట్ డ్యాం నుంచి నీటిని విడుదల చేసిన నేపథ్యంలో వారు పరిశీలించారు. రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులెవరూ నదిలోకి దిగి స్నానం చేయకూడదని, శ్రీ మఠం వారు ఏర్పాటు చేసిన షవర్ల దగ్గరే స్నానాలు చేయాలని భక్తులకు సూచించారు. విఆర్ఓ భీమన్న, సిబ్బందికి పలు సూచనలు చేశారు.



### తెదేపా కార్యకర్త సుభాష్ మృతి

## టిడిపి పార్టీకి తీరని లోటు

**ఆ కుటుంబానికి అండగా తెదేపా పార్టీ ఉంటుంది**

**టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి**


**పాడేరు జూలై 28:సూర్య న్యూస్:** అల్లూరి జిల్లా ముంచంగిపుట్ మండలం కదుతుల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గెమెల సుభాష్ అనారోగ్యంతో స్వర్గస్థులయ్యారని తెలుసుకొని టిడిపి డివిజన్ నాయకులు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అగ్రామానికి చేరుకొని సుభాష్ పార్థివ దేహాన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేసారు .సుభాష్ అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా పలకరించి కలిసి మెలిసి ఉండేవాడని ఆయన టిడిపి పార్టీ పట్ల వీర విదేయుడని వీర అభిమానంతో ఆయన యొక్క సహాయ సహకారం అందించే వాడని, అలాంటి వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో గీతం హాస్పిటల్ లో వైద్యం పొందుతూ స్వర్గస్థులు అయి మాన మధ్య లేకపోవడం అందరికీ తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో పాటు ముంచంగిపుట్టు టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, కిల్లో బలరాం, గిడ్డంగి రాంమూర్తి, సి పి ఎం పార్టీ సర్పంచ్ కొర్ర త్రినాధ్, కీరసాని లైకోన్, రాందాస్, సోనాదొర్ అలానే కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.



## ఘనంగా నాగుల చవితి వేడుకలు

**నాగుల కట్టల వద్ద పోటెత్తిన మహిళలు, భక్తులు, చిన్నారులు**

**హొళగుంద జూలై 28 సూర్య న్యూస్:** మండల కేంద్రములో నాగుల చవితి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. నాగేంద్ర స్వామిదేవాలయం, మరియు పలు దేవాలయాల్లోని పాము కట్ట వద్ద భక్తులు పోటెత్తారు.నాగుల విగ్రహాలకు ఆవుపాలతో అభిషేకాలు చేశారు. నాగుల చవితి సందర్భంగా దేవాల యాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయాలకు చేరుకుని పుట్టలో పాలు పోశారు.స్తానిక ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర గల నాగప్ప కట్ట, మరియు బస్టాండ్ వద్ద గల నాగప్ప కట్ట వద్ద భక్తులు తెల్లవారుజామునే వెళ్ళి పూజలు జరిపి,పాము పుట్టలో పాలు పోశారు.





**నాగుల చవితి అంటే :-** నాగదేవతలను ఆరాధించే పండుగ నాగులచవితి. శ్రావణ మాసంలో మొదటి సోమవారం సందర్భంగా భక్తులు నాగుల చవితిని జరుపుకున్నారు ఏపీ, కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో నాగుల చవితి ప్రధాన పండుగ.కొంతమంది ఇంట్లో నాగదేవత విగ్రహం పెట్టి పూజలు చేస్తారు. కానీ కొన్ని ప్రదేశాలలో భక్తులు పాము పుట్ట వద్దకు వెళ్లి నైవేద్యం సమర్పించి ఇతర పూజలు చేసి పాలు పోస్తారు. నాగుల చవితి సందర్భంగా మహిళలు ఉపవాసం ఉండి నాగపూజను చేస్తారు. అలాగే ఆలయాల్లోని పుట్ట వద్దకు పాలు పోసి, నైవేద్యం సమర్పిస్తారు. తమ సంతానాన్ని క్షేమంగా ఉండాలని మహిళలు నాగపూజను ఆచరిస్తారు. పాలు, కుంకుడు, పసుపు, విభూతి, బెల్లం, నల్ల నువ్వుల మిశ్రమంతో చేసిన తీపి పదార్థాలతో పాలు బెల్లం, తెల్ల నువ్వులు, ఉడకబెట్టని మిశ్రమంతో తయారు చేసి పుట్టల వద్ద నైవేద్యంగా ఉంచుతారు. అలాగే కొంతమంది గుడ్లను కూడా పుట్ట వద్ద ఉంచుతారు. నాగదేవత పుట్టపై పసుపు, కుంకుమ్మ వేసి పూలు పెడతారు. దీపం వెలిగించి తమతో తెచ్చుకున్న నైవేద్యాన్ని పుట్ట వద్ద ఉంచుతారు. పూజ అనంతరం కొంచెం పుట్ట మన్ను ను తీసుకుని వెళ్తారు మహిళలు. నాగుల చవితి, నాగుల పంచమి రోజు నాగేంద్రుడిని ఆరాధిస్తే సకల రోగాలు తొలగిపోయి ఆరోగ్యవంతులం అవుతారమని భక్తుల విశ్వాసం.

### సిపిఆర్ వైద్య శిక్షణలో అందరూ...

# భాగస్వాములు కావాలి :డాక్టర్ కళ్యాణ్

**కాకినాడ బ్యూరో జూలై 28 సూర్య న్యూస్ :** గుండెపోటుతో ఆపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను సకాలంలో సి పి ఆర్ ద్వారా బతికించేందుకు ఎక్కువ అవకాశం ఉందని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ట్రస్ట్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అక్షర పబ్లిక్ స్కూల్లో సిపిఆర్ శిక్షణ సోమవారం కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారంభిస్తూ ఇటువంటి కార్యక్రమాలు పిల్లల కు నేర్పించడం ద్వారా చుట్టుపక్కల జరిగే ఇటువంటి సంఘటనలను చూసి సకాలంలో స్పందించడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్న దృష్టితో ప్రతి పాఠశాలలోనూ 9 మరియు 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వదలచామని చెప్పారు. గుండె ఆగిపోయినప్పుడు విద్యార్థులు ఎలా స్పందించాలి ఎలా సహాయమందించాలి సహాయం కోసం ఎలా పిలవాలి అన్న అంశాలలో ప్రత్యక్షంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దీని ద్వారా విద్యార్థులకు సులభంగా అవగాహన కలుగుతుంద న్నారు. సిపిఆర్ శిక్షణ కార్యక్రమాలను కృష్ణాజిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా పరిధిలో ఉన్న అన్ని రెవెన్యూ జిల్లాల కు చెందిన పాఠశాలలకు మరియు రోటరీ సభ్యులకు నిర్వహించ దలిచామని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చెప్పారు. ఈ కార్యక్రమం ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ (ఐ ఎస్ సి సి ఎం) ఇండియన్ రెస్పిటేషన్ కౌన్సిల్ ఫెడరేషన్ (ఐ ఆర్ సి ఎఫ్ )ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ )రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సంయుక్తా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చెప్పారు. ఉపాధ్యాయులకు కూడా ఇంటర్నల్ ట్రైనర్లుగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి వివరించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు వంశీ చెస్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ ద్వారా పిల్లలకు అవగాహన కలుగుతుందని తమ పరిసరాల్లో ఈ విధమైన సమస్యతో బాధపడే వారిని సకాలంలో గుర్తించి కాపాడేందుకు ప్రాథమికంగా సిపిఆర్ చేయడానికి మానసిక ధైర్యం కలుగుతుందన్నారు. వైద్యుల పర్యవేక్షణలో ఇటువంటి శిక్షలు జరగడం వల్ల శాస్త్రీయ విధానంతో విద్యార్థుల అవగాహన చేసుకోవడమే కాక వారి సందేహాలను నివృత్తి చేయడానికి అసోసియేషన్ సభ్యులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని వాటి గోపీనాథ్ అన్నారు. తమ క్లబ్బు లోని సభ్యులందరికీ సిపిఆర్ లో శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నామని వాటి వివరాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. అక్షర స్కూల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ధ్రువీకరణ పత్రాలను డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మరియు డాక్టర్ గోపీనాథ్ చేతుల మీదుగా అందజేశారు. రోటరీ డిస్ట్రిక్ట్ స్కూల్ సిపిఆర్ కమిటీ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి యువత ప్రాణ రక్షకునిగా మారాల్సిన అవసరం ఎంతో ముఖ్యమని అన్నారు. గోల్డెన్ జూబ్లీ క్లబ్ లో వివిధ అసోసియేషన్ లకు చెందిన వ్యక్తులు సభ్యులుగా ఉండడం గర్వించదగ్గ అంశంగా ప్రస్తావిస్తూ వారి వారి సంఘ సభ్యులకు కూడా తాము శిక్షణ ఇవ్వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని చెప్పారు .ప్రతి పాఠశాలలోనూ ఈ తరహా శిక్షణ ఇవ్వదలిచామని ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యం 98854 72314 లో సంప్రదించవచ్చని డాక్టర్ రామకృష్ణ ప్రకటించారు. కార్యక్రమంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సామవేదం శ్రీనివాస్,ఇండియన్ రిసస్పి టేషన్ కౌన్సిల్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎస్ సి చక్రరరావు ,క్లబ్ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా కోశాధికారి ఉదయ్ చక్రవర్తి ,ఆర్ఐసి కమిటీ చైర్మన్ చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### మున్సిపల్ కమీషనర్‌కు...

## ధనంబోడు నివాసితుల విన్నపాలు

**జగ్గయ్యపేట జూలై28 సూర్య న్యూస్:** పట్టణ శివారు కాలనీ ధనంబోడు నివాసితులు ఆ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ తులసీకృష్ణా రావుకు వినతి పత్రం ఇచ్చారు. ప్రధానంగా డ్రైనేజీ,,వీధిలైట్లు, కంప చెట్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాలనీలోని మహిళలపై,చిన్న పిల్లలపై కోతులు దాడులు చేస్తున్నాయని కోతులు ,కుక్కల బెడద నుంచి కాపాడాలని కమీషనర్ కు గోడు విన్నవించుకున్నారు.త్వరలోనే తాను వార్డు పర్యటన చేసి సమస్యలను పరిష్కరిస్తామని కమీషనర్ వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గజ్జ శంకర్,దానబోయిన కాటమరాజు,దారెల్లి రాజు,కనపర్తి సత్యంబాబు, రంగిశెట్టి సాయి, కాలనీ మహిళలు పాల్గొన్నారు.



## P4 పథకం స్ఫూర్తితో చర్మా కారుడు దత్తత

**చిర్రా స్వామిని దత్తత ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆలేటి దుర్గాప్రసాద్**

**కొత్తపేట జూలై 28 సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం ఆవిడి గ్రామం ప్రభుత్వ ఉపాధ్యాయుడు మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో పనిచేస్తున్న ఆలేటి దుర్గాప్రసాద్ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన P4 పథకం యొక్క స్ఫూర్తిని ఈ ఉపాధ్యాయుడు ఆవిడరేవులో ఉన్న చెప్పులు కొట్టుకునే చిర్రా స్వామిని దత్తత తీసుకొని అతనికి వృత్తికి కావలసిన పరికరాలు మరియు ఒక ఐరన్ టేబుల్ లాకర్తో సుమారు పదివేల రూపాయలు ఖర్చు చేసి ఆ వ్యక్తికి ఈ మాస్టారు కూటమి సభ్యుల అందరి లో సమక్షంలో ఇచ్చి తన వృత్తికి జీవన భృతి కల్పించిన మాస్టార్ ని అందరూ అభినందిస్తున్నారు.



## మానవతా అద్వర్యంలో ఆర్థిక సహాయం

**తాళ్ళపూడి జూలై 28 సూర్య న్యూస్ :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన అన్నదేవరపేట వాసి కొయ్య ముత్యాలు కుటుంబానికి ఆసరాగా మానవత సేవా సంస్థ తరపున 6 వేలు, వాసిబోయిన చంద్రయ్య 500, గెడ్డం సాయిబాబా 500 కలిపి మొత్తంగా 7 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడ మైనదని సంస్థ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాలు, కన్నీలు ఉన్నచోట మానవత ఆఘమేఘాలపై వాలిపోతుందని, కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవడమే సంస్థ ధ్యేయమని అన్నారు. ఫౌండర్ రామచంద్రారెడ్డి వారి ఆశయాల మేరకు విద్య, వైద్యం విషయంలో సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. సంస్థ జిల్లా కన్వీనర్ వాసిబోయిన చంద్రయ్య మాట్లాడుతూ రాబోవు రెండు నెలలు సభ్యత్వాల టైమ్ కాబట్టి మానవతావాదులు స్పందించి సంస్థకు రూ.600 సభ్యత్వం ఇచ్చి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సంస్థ శాంతి ర్యాలీ కన్వీనర్ గెడ్డం సాయిబాబా మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి సంస్థ తరపున సాయం చేయడానికి ఎపుడూ ముందుంటామని, మానవతావాదులు స్పందించి సౌదామిని కుటుంబాన్ని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతరావు, సాయన సుబ్బారావు, అంకెం సురేష్, కవల రామాంజనేయులు, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణదారులకు...

## రెవెన్యూ శాఖ అధికారులు నోటీసులు జారీ


**రెండు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించు కోవాలి**

**పాడేరు జూలై 28సూర్య న్యూస్ :** కేంద్రంలో ఆర్ ఎండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన దుకాణదారులకు సోమవారం రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు.రెండు రోజుల్లో మీరు నిర్మించుకున్న నిర్మాణాలు స్వచ్ఛందంగా తొలగించాలని లేనిపక్షంలో నిర్మాణాలు మేమే తొలగిస్తామని హెచ్చరికలు జారీ చేశారు.పాడేరు అల్లూరి జిల్లా కేంద్రం కావడంతో రోజురోజుకు పాడేరు పట్టణమంతా ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు గురి అవుతున్న సంగతి అందరికీ విధితమే. అలాగే ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైన దానిపై అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ భూములు స్వాదిన పరచుకోవాలని కోర్టు ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ తూతూ మంత్రంగా ఆక్రమానాలు తొలగించి వదిలివేసిన పరిస్థితి ఉంది. మళ్లీ ఇప్పుడు నోటీసులు జారీచేసి వదిలి వేస్తారు తొలగిస్తారు వేచి చూడాల్సిందే మరి..



# లిఫ్ట్ ఇరిగేషన్ ను సందర్శించిన ఎమ్మెల్యే

**తాళ్ళపూడి జూలై 28 సూర్య న్యూస్ :** మండలం లో పైడిమెట్ట ఎత్తిపోతల పథకం వద్ద ట్రాన్స్ఫార్మర్ ఆదివారం రాత్రి కాలిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మరియు కూటమి నాయకులు ట్రాన్స్ఫార్మ్ సోమవారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ముప్పిడి విలేకరులతో మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గం లో ఐదు ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం దాదాపు 2006 నుంచి రైతులకు నీరు అందిస్తుందని అన్నారు. ట్రాన్స్ఫార్మర్లు ఎక్కువ కాలంగా పనిచేయడం కారణంగా ఒక్కొక్కసారి ఇలా అనుకోని పరిస్థితుల్లో దగ్ధమవుతున్నట్లు తెలిపారు. గతంలో కుమారదేవం మరియు పైడిమెట్ట ఎత్తిపోతల పథకంలో ట్రాన్స్ఫార్మర్లు అగ్నికి ఆవుతాయి అన్నారు. పాత ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులు చేస్తే కొంతకాలమే పనిచేస్తున్నాయని అన్నారు. కొత్తవి ఏర్పాటు చేస్తే ఎక్కువ కాలం రైతులకు నీరు అందించే దిశగా పంపు హౌస్ నిర్వాహకులు ముందుకు వెళతారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పంపింగ్ స్కీములకు అవసరమైన మోటార్లు, స్టార్టర్లు తదితర పరికరాలను స్కీములకు అందించాలని అన్నారు. కలెక్టర్, మంత్రులతో మాట్లాడి కొత్త ట్రాన్స్ఫార్మర్లను తొందరగా అందుబాటులోకి తీసుకువస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పంపింగ్ స్కీం అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం మాట్లాడుతూ ప్రస్తుతం వరి నాట్లు ఊడుపు దశలో ఉన్నాయని వీలైనంత తొందరలో ట్రాన్స్ఫార్మర్లు అందుబాటులోకి తెచ్చి పంటలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రైతులకు నీరందిస్తామని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, విద్యుత్ శాఖ ఏ.ఈ. గరగ. శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ, వీఆర్వో లీలావతి, నాయకులు జొన్నలగడ్డ సుబ్బయ్య చౌదరి, గన్నిన సత్తిబాబు, గంటా కృష్ణ, కొప్పాక కోట్నిస్, నామన పరమేశ్వరరావు, కూచిపూడి గణపతి, కందుల నాగు, కూటమి నాయకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆండాళ్ తిరు నక్షత్ర పూజలు



**జగ్గయ్యపేట జూలై 28 సూర్య న్యూస్ :** పట్టణంలో విజయవాడ రోడ్డులో ఉన్న శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ఆండాళ్ తిరు నక్షత్రం సందర్భంగా సోమవారం శ్రీ ఆండాళ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు పై...

# డిగ్రీ విద్యార్థులకు అవగాహన

**మంత్రాలయం జూలై 28 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన మంత్రాలయం రాఘవేంద్ర డిగ్రీ కళాశాల విద్యార్థులు తో సోమవారం ఈవ్ టీజింగ్, సైబర్ నేరాల పై



అవగాహన నిర్వహించారు. ముందుగా ఎస్ ఐ శివాంజల్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాఘవేంద్ర డిగ్రీ కళాశాల నందు విద్యార్థిని విద్యార్థుల కు సైబర్ నేరాల, ఈవ్ టీజింగ్, రోడ్ ప్రమాదాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్య విషయం ఎవరైనా విద్యార్థిని విద్యార్థులకు ఈవ్ టీజింగ్ పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అన్లైన మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నానో ఎరువులనే వాడాలి

### మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ గౌడ్

**ఆలూరు జూలై 28 సూర్య న్యూస్:** మండలంలోని రైతులు నానో ఎరువులను వాడి భూములను సారవంతంగా ఉంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ గౌడ్




అన్నారు.ఈ సందర్భంగా సోమ వారం ఆయన మాట్లాడుతూ నానో ఎరువుల వినియోగం ద్వారా ముందు తరాలకు సారవంతమైన భూములను అందించవచ్చని అన్నారు.దేశ ఆహార భద్రతతో పాటు ఆశించిన స్థాయిలో దిగుబడులు సాధించేందుకు నానో ఎరువుల వినియోగం ఒకటే ప్రత్యామ్నాయ పద్ధతి అని తెలిపారు. కావున రైతులు యూరియాను అధికంగా వాడరాదని యురియా వాడకంపై కూడా ప్రజలకు అవగాహన కలిగి ఉండాలన్నారు.రైతులకు యూరియాను అందజేశారు.

# చీకటిని తలపిస్తున్న ర్యాలీ గ్రామ విధులు

### పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

**ఆత్రేయపురం జూలై 28 సూర్య న్యూస్:** ర్యాలీ కొన్ని గ్రామ వీధుల్లో లైట్లు వెలగకపోవడం ప్రజలు చీకట్లో వెళుతూ ఆందోళన చెందుతున్నారు. రజక పేట 11వ



వార్డు వెనకాల గత కొన్ని రోజుల నుండి వీధిలైట్లు వెలగడం మానేశాయి. గ్రామంలో వీధి దీపాలు వెలగక నెలలు గడిచిపోయిన పంచాయితీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. వీధిలైట్లు వెలగడం లేదని గ్రామస్తులు మొరపెట్టుకున్న ఏమాత్రం పంచాయతీ కార్యదర్శి లైట్లు వెలగడానికి చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. రాత్రి సమయంలో పిల్లలు ముసలివారు వీధుల్లో రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు. అనేక ప్రధాన సెంటర్లో లైట్లు వెలగవ పోవటం వల్ల రాత్రి సమయంలో గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి గ్రామంలో వీధిలైట్లు ఎలిగేందుకు సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అయితే ఈ సమస్య ఈ గ్రామ పంచాయతీలో లైట్లు మరమ్మతు చేసే వ్యక్తి సరిగా స్పందించట్లేదు అంటూ, గ్రామపంచాయతీ సిబ్బంది చెబుతున్నారు. ఇలాంటి వ్యక్తులపై సంబంధిత పై అధికారులు మండల ఎంపీడీవో చర్యలు తీసుకుని మరో కొత్త వ్యక్తులను నియమించి చీకటి దారిని వెళ్లే ప్రజలకు వెలుగును చూపాలని కోరుతున్నారు.

### సారా వ్యాపారాలకు చుక్కలు చూపించిన

# సీఐ సన్యాసినాయుడు

**150 లీటర్లు సారా స్వాధీనం, 6000 లీటర్ల పులుపు ధ్వంసం**

**అల్లూరి సీతారామరాజు జూలై 28 సూర్య న్యూస్ :** జిల్లా లోని హుకుంపేట మండలం ఓల్డా పంచాయతీ పూసలగురువు, ఉప్ప మరియు పరిసర ప్రాంతాల్లో హుకుంపేట





మండల సిఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్మెంట్, మరియు జిల్లా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మమేకమై ఓల్డా మరియు మత్స్య పురం పంచాయతీ పరిధిలో గల పూసలగురువు, ఉప్ప గ్రామాల్లో నేడు స్థానిక సీఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పాడేరు ఎక్సైజ్ శాఖ వారితో ముకుముడిగా సారా బట్టీలపై పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా హుకుంపేట సీఐ సన్యాసి నాయుడు మీడియాతో మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు నేడు ఒల్డా పంచాయతీ పరిధిలో గల పరిసర %జూతీఖ%సారా బట్టీలపై దాడి చేపట్టడం జరిగిందని ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధం చేసిన 6000 లీటర్ల పులుపు గుర్తించి ధ్వసం చేయడం జరిగిందని అలాగే సారా తయారీకి వాడే నల్ల బెల్లం దిమ్మలను 150 లీటర్లు నిల్వ సారాను స్వాధీన పరుచుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ పరిసర ప్రాంతాల్లో కొన్ని గ్రామాల్లో గ్రామస్తులు కొంతమంది మమేకమై మూకుముడిగా వ్యాపారం కొనసాగిస్తున్నారని, గతంలో పోలీసులు పట్టుకునేందుకు ఆ గ్రామాలకు వెళ్ళినప్పుడు సారా వ్యాపారులు పోలీసులను చూడగానే ఇల్లు విడిచి పారిపోతున్నారని, వారి ఇళ్లల్లో సారా పట్టుకున్న వారి వివరాలు చెప్పండి అని గ్రామస్తులు అడిగితే మాకు తెలియదు అంటూ సమాధానం ఇవ్వడంతో నేడు స్థానిక వీఆర్ఏ వీఆర్వో సంబంధిత అధికారులను ద్వారా పరారైన వారి వివరాలు సేకరించామని పరారైన వారిని వేగవంతంగా అదుపులోకి తీసుకొని చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ టీ వి వి ఎస్ ఎన్ ఆచార్య, స్థానిక ఎస్సై సూర్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### నక్సల్బరీ విప్లవ ఉద్యమ నేత అమరజీవి....

# చారు మజుందార్ 53 వ వర్ధంతి

**సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో అమర వీరుల సంస్కరణ సభ**

**నందికొట్కూరు జూలై 28 సూర్య న్యూస్.** నందికొట్కూరు టౌన్ వాల్మీకి నగర్ బైపాస్ రోడ్డులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బి. రామకృష్ణ అధ్యక్షత వహించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ. జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు జెండా ఎగురవేశారు అనంతరం పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విప్లవ వేగుచుక్క నక్సల్బరీ ఉద్యమ నేత చారు మజుందారు ఆశయాలు కొనసాగిస్తామని కార్యకర్తలందరూ ప్రతిజ్ఞ చేశారు. మోడీ పాలనలో విప్లవకారుల పైన ప్రజాస్వామ్యం పైన జరుగుతున్న మతోన్మాద ఫాసిస్టు దాడులను ఎదిరించాలని దేశంలో ఆపరేషన్ కగారు పేరుతో ఛత్తీస్గఢ్ అడవుల్లో మావోయిస్టుల పైన నరమేధం కొనసాగిస్తున్నారని



ఆదివాసీలను అంతం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ విస్తరిస్తుందని బీహార్ రాష్ట్రంలో 12 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు జార?ంట్లో ఒక ఎమ్మెల్యే గెలిచారని దేశం మొత్తం కూడా బీహార్ వైపు చూస్తుందని ఆయన అన్నారు. అందువలన మన జిల్లాలో నియోజకవర్గా ల్లో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ విస్తరణ కోసం ప్రజా సమస్యల పైన ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాటే పోగు స్వమన్న, చెరుకు చర్ల గాబ్రియల్, ఈ భాస్కర్ గౌడ్, ఎస్ మహబూబ్ బాషా, ఈ నరసింహ, తుడుచర్ల రాజు, చిన్న అంకన్న,వడ్డే రాజు, వి సుధాకర్, మహిళా నాయకురాలు. ఎస్ బిబీ,బి. లక్ష్మీదేవి, బి గీతాంజలి, ఈ నాగమణి, ముత్తు జాబి, మద్దమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు దారి చూపాలి

**డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందించిన కాలనీవాసులు**

**చిలమత్తూరు (రూరల్) జూలై28 సూర్య న్యూస్:** మండల పరిధిలోని దేమకైతే పల్లి పంచాయతీ కొర్లకుంట గ్రామం కాలనీవాసులకు గత కొన్ని సంవత్సరాలుగా స్మశాన



వాటిక కు వెళ్లడానికి దారి లేక నానా అవస్థలు పడుతున్నారు. స్మశాన వాటికలోకి పోయే దారిలో ముండ్ల కంపలు పోవాలంటే గ్రామస్తులు, బంధు వులు, అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఈ స్మశాన వాటికకు దారి విష యం ఇన్ని సంవత్సరాలైనా పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరమని కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ దళితుల తలరాతలు మారలేదు మండల వ్యాప్తంగా దళితుల స్మశాన వాటికకు స్థలాలు లేక స్మశాన వాటిక లకు దారి లేక దళితులు ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నారు అయినప్పటికీ వారి సమస్య తీర్చే నాథుడే లేకపాయ ఇప్పటికైనా అధికారుల వారు స్పందించి దళిత స్మశాన వాటిక సమస్య లను పరిష్కరిస్తారని మండల వ్యాప్తంగా దళితులు ఎదురుచూస్తున్నారు ఈ కార్యక్రమంలో నరసింహమూర్తి, జగన్నాథ్, తిమ్మప్ప, గోపాలకృష్ణ, రామకృష్ణ, నాగరాజు, పెద్ద తిప్పన్న, రామాంజినప్ప, వేణు, ఈశ్వర్, నాగేంద్ర, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటిస్థలం ఎవరిది...?

**పట్టా ఇద్దరికిచ్చారు -అమ్మినది వేరొకరు**

**చౌడేపల్లి జులై 28 సూర్య న్యూస్ :** మండలంలోని పుదిపట్ల గ్రామపంచాయతీ పుదిపట్లలో సర్వేనెంబర్ 65/1 ఆంజమ్మ కు 1.25 సెంట్లు, మంగమ్మ కు,0.1 సెంటు ఇరవై ఐదు



సంవత్సరాల క్రితం పట్టా ఇచ్చారు. ఐతే సదరు భూమిని గతం లో వెంకట రెడ్డి భార్య వెంకటలక్ష్మమ్మ అమ్మినట్లు 22 మే 1998 లో కూడా అగ్రిమెంట్ చేసుకున్నారు. ఐతే అదే భూమిని అదేగ్రామానికి చెందిన హరినాథ్ రెడ్డి అనే అతను 2025 లో 1561/2025 గా కొనుగోలు చేశారు. ఈ సమస్య పైన ఇరువర్గాలు గొడవల నేపత్యం లో సదరు భూమికి సర్వే చేయాల్సిన అధికారులు సర్వే చేయుటకు వెళ్ళినప్పుడల్లా హరినాథ్ కుటుంబీకులు అడ్డుపడుచున్నారు. ఈ మద్య కూడా ఈ ఖాళీ స్థలం విషయమై పోలీస్టేషన్ లో పంచాయతీ కూడా నిర్వహించినట్లు అక్కడ వివాదమై ఇరువర్గాలు మాట్లాడుకున్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి గ్రామకంఠం లో ఎవరికైతే పట్టాలు ఇచ్చారో వారికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

### వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న

# ఉప ముఖ్యమంత్రి ఓ ఎస్ డి

**ఆత్రేయపురం జూలై 28 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి



వారిని సోమవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఓ ఎస్ డి కె.వెంకటకృష్ణ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆయనకు అధికా రులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానం తరం వేదా శీర్వచనం అందజేశారు. వారితోపాటు ఎం.పి.డీ.ఓ బి.వెంకట రామన్, కరుటూరి నరసింహారావు, ఏపుగంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### బుజ్జి బుజ్జి నెల్లూరు ఎస్టీ కాలనీలో

# న్యాయ విజ్ఞాన సదస్సు

**నెల్లూరు జులై 28 సూర్య న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ





కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి ఆధ్వర్యంలో సోమవరం బుజ్జి బుజ్జి నెల్లూరు ఎస్టీ కాలనీ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి చేతుల మీదగా జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరవద్దు.. జన్మనిచ్చిన తల్లిదండ్రు లను ఎన్నటికీ మరవద్దు అనే కరపత్రాలను ఆమె ఆవిష్కరించరు. అనంతరం జడ్జి మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రేమ అమృతం కన్నా తీయనిది అక్షయపాత్రల తరగనిది అని అన్నారు ..తల్లి యొక్క గౌరవం భూమి కంటే మహెూత్సమైనది అని, తండ్రి ఆకాశం కంటే గొప్పవాడని పేర్కొన్నారు.. నీకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కళ్ళల్లో ఎన్నటికీ అసురులు నింపకు నీ సంతాన ధర్మాన్ని ఎన్నటికీ మరవవదని కోరారు. నేటి పాశ్చాంశ సంస్కృతిలో కొట్టుకుపోతూన కన్నతల్లిని ఉన్న ఊరును నిర్లక్ష్యం చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా సెంట్రల్ జైల్ సోషల్ ఇంక్యుబేషన్ కమిటీ సభ్యుడు ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలు పంపకుండా వృద్ధులను పెద్దలను గౌరవించే సంస్కృతిని పెంపొందించుకోవాలని కోరారు. ప్రధానంగా విద్యార్థులు యువత నైతిక విలువలను పెంపొందించుకొని కుటుంబ వ్యవస్థ యొక్క విశిష్టతను అవగాహన చేసుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కోరారు. మాలకొండ రెడ్డి తల్లిదండ్రులు మరవద్దు అనే కరపత్రాలు ముద్రించిన వాటిని న్యాయమూర్తి చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు. తదుపరి మీకు ఏమి అవసరమైన మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవలసినదిగా తెలిపారు.

# గిరిజనుడు పేరుతో గిరిజనేతరుడు బహులా అంతస్తు నిర్మాణం

**రెవెన్యూ, పంచాయితీ అధికారులకు బురిడీ కొట్టిస్తున్న గిరిజనేతరుడు**

**పాడేరు జూలై 28 సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలో రోజు రోజుకు గిరిజనుల (బినామీ) పేర్లతో గిరిజనేతరులు బహుళ అంతస్తులు నిర్మాణాలు యదేచ్ఛగాకొనసాగు తున్నాయి. దర్జాగా గిరిజన ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్నారు.వీరికి కొంతమంది గిరిజన రాజకీయ నాయకులు,గిరిజన ఉద్యోగస్తులు, చోట మోట పలుకుబడి కలిగిన గిరిజనులు వత్తాసు పలుకుతుండడం కొసమెరుపు.అటువంటి గిరిజన ద్రోహులను వారి బుట్టలో వేసుకొని పేర్లతో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ఇదంతా పక్క బినామీ అని రెవెన్యూ, పంచాయతీ అధికారులకు తెలిసిన పట్టించుకున్న పాపం లేదు.ఏదో నామా మాత్రాన అడిగితే బినామీ దారుడు నేనే కట్టించుకుంటున్నాని .ఇది నా పేరు నే ఉంది అంటూ ముందుకు రావడం మాకెందుకో గోలా మాకు పైసల్ సమర్పయామి అంటూ గాలికి వదిలేస్తున్నారు. బినామీ దారుడు యొక్క గత ఆర్థిక స్థితి గతులు అడిగే ప్రయత్నం లేదు. అటువంటి గిరిజనులను (బినామీ) గుర్తించి ప్రభుత్వ పరంగా వారికి వస్తున్న రాయితీలను రద్దు చేస్తే దారికి వస్తారు.వణుకు పుట్టుతాయ్, అదేమి కాదని గిరిజనుల హక్కులు చట్టాలను కాపాడాల్సిన అధికారులు బురిడీ



కొట్టించే గిరిజనేతరుల వెనకేసుకొని రావడం వెనక అంతర్యం ఏమిటో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోతుంది. సరిగ్గా ఇలాంటి సంఘటన పాడేరు మండలం కొత్త పాడేరు గ్రామానికి వెళ్ళే దారి సాయిబాబా గుడి ఎదురుగా ఓ గిరిజనేతరుడు గిరిజనుడి పేరు మీద దర్జాగా నిర్మాణం చేపడుతున్నారు. దీన్ని పలు వార్త పత్రికలకు బినామీ పేర్లు తో నిర్మాణాలు అంటూ ప్రచురించింది ఎట్టకేలకు నిలుపుదల చేయడానికి వెళ్ళిన పంచాయతీ అధికారులను ఇది గిరిజనుడు పేరు మీదే నిర్మాణం కొనసాగుతుందనీ,ఈ స్థలం పట్ట కలిగిన స్థలమని, అధికారులకు వెనక్కి పంపిన సంఘటన వెలుగు చూసింది . బినామీ వ్యవస్థ ను అరికట్టాలని పలు ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులే 1/ 70 భూ బదలింపు చట్టంన్ని తుంగలో తొక్కుతున్నారనీ, ఇందుకు నిదర్శనమం కొత్త పాడేరు గ్రామానికి చెందిన సంఘటనే అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు బినామీ పేర్లతో గిరిజనేతరులు నిర్మాణాలు చేపట్టిన వాటన్నిటిని గుర్తించి గిరిజనేతరులకు ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసి బినామీలుగా ఉన్న గిరిజనులను ప్రభుత్వ పరంగా ఉన్న రాయితీలన్నీ తొలగించాలని గిరిజన మేధావులు గిరిజన సంఘాలు గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. రెవిన్యూ అధికారులు చర్యలు చేపడతారో లేదో వేచి చూద్దాం.

సూర్య



# ఘనంగా నాగుల చవితి

## పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**రుద్రవరం జూలై 28 సూర్య న్యూస్:** మండలంలో సోమవారం నాగుల చవితి, గరుడ పంచమి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో



కొలువై ఉన్న నాగేంద్రుని పుట్టలో పాలుపోసి, పిండి వంటలు, పప్పు దినుసులు నైవేద్యంగా పెట్టి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వారి మొక్కులను తీర్చుకున్నారు . నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోయడం అనాదిగావస్తున్న ఆచారం అని ఈ పూజల వల్ల సకల దోషాలు తొలగిపోయి సుఖశాంతులతో వర్ధిల్లాలని పూజలు చేయడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా మహిళలు పూజలు చేశారు.

# వ్యాఘ్రరాజానికి అభయం

## పెద్ద పులులకు పుట్టినిల్లు భారతదేశం

## పెద్ద పులి ఆవాసంగా నల్లమల అభయారణ్యం.

## నేడు అంతర్జాతీయ పులుల దినోత్సవం

**నంద్యాల జూలై 28 సూర్య న్యూస్:** ఉట్టిపడే రాజసం...ఒళ్లంతా పౌరుషం..సింహానికి దానికి తీసిపోని దర్పం.. సాటిలేని సొగసు... నడకలో ఠీవి.. వేటలో దానికదే సాటి..





పంజా విసిరితే ఎంతటి ప్రత్యర్థి అయినా మట్టికరవాల్సిందే.. అదే పెద్దపులి. రాజసం, దర్పం, ఠీవి దాని నడకలో కనిపిస్తుంది. మనిషి క్రూరత్వానికి బలే అవుతూ తన ఉనికిని కోల్పోతూ, భూమిపై అంతరించిపోతున్న జంతు జాతుల జాబితాలో పులి పేరు చేరడం అత్యంత బాధాకరమైన విషయం. పర్యావరణ సమతుల్యతకు దోహదపడే పెద్ద పులిని సంరక్షించుకోవడం మనందరి బాధ్యత. అడవిలో పెద్దపులి ఉంటే ఆ ప్రాంతమంతా వృక్ష సంపద, పచ్చదనం, వన్యప్రాణుల తో పరిఢవిల్లుతుంది. వాతావరణం సమతుల్యంగా ఉంటుంది. అందువల్ల అంతరించిపోతున్న పెద్దపులులను సంరక్షించేందుకు పర్యావరణవేత్తలు, ప్రభుత్వాలు చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. క్రమంగా దేశంలో పెద్దపుల్ల సంఖ్య పెరుగుతుంది. దేశవ్యాప్తంగా 2006లో 1,411 పులులు ఉండగా 2023 లో ఆ సంఖ్య 3,682 కు చేరినట్లు అధికారులు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న నల్లమల అడవులు పులి సంరక్షణకు ఆశ్రయ దుర్గంగా మారాయి. పులి ప్రవర్ధనానికి ఈ ప్రాంతం అత్యంత అనుకూలంగా పర్యావరణాన్ని కలిగి ఉంది. 20240 లెక్కల ప్రకారం 100కు పైగా పులులు ఉన్నట్లు తెలుస్తోంది. నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ కు విస్తరణ పులుల అభయారణ్యంగా ఉంటున్న గుండ్ల బ్రహ్మేశ్వరం వన్యప్రాణి అభయారణ్యంలో కూడా పులులు క్రమేపీ విస్తరిస్తూ వైయస్సార్ కడప జిల్లా వరకు చేరుకుంటాయి. ముఖ్యంగా నల్లమల లోని నంద్యాల, ఆత్మకూరు, మార్కాపురం, గిద్దలూరు, నాగార్జునసాగర్ అడవి డివిజన్ లు, తెలంగాణ లోని అచ్చంపేట అడవి డివిజన్లలో విస్తరించిన నాగార్జునసాగర్-శ్రీశైలం పులుల అభయారణ్యంలో సిబ్బంది పర్యవేక్షణ, మానవ వనరులను అత్యంత ప్రతిభావంతంగా వినియోగించు కోవడం వంటి అంశాల కారణంగా ఇక్కడ పులులు క్రమేపీ పెరుగుతున్నాయి. 2015లో పుల్ల గణన చేపట్టగా 37 పులులు మాత్రమే అని తేలింది. పదేళ్లలో ఆ సంఖ్య క్రమేపీ పెరుగుతూ ప్రస్తుతం వందకు పైగా చేరినట్లు సమాచారం. విస్తరణ రీత్యా రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తారించి ఉన్న నాగార్జునసాగర్ శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యం దేశంలోనే 54వ అభయారణ్యంలో అతిపెద్దది.

# సంక్షోభంలో సంక్షేమ హాస్టల్లు

: చంద్రశేఖర్ యాదవ్


## సంక్షేమ విద్యార్థులకు కనీస సౌకర్యాలు, మౌళిక వసతులు కరువు

## విద్యార్థులకు మంచినీటి సౌకర్యాన్ని మడత పెట్టేసిన కూటమి ప్రభుత్వం

## కూటమి ప్రభుత్వానికి సంక్షేమ విద్యార్థులు అంటే అలుసా..?

## సర్కారు హాస్టల్లపై కపట ప్రేమని చూపుతున్న కూటమి ప్రభుత్వం

**శింగనమల జులై28 సూర్య న్యూస్:** జిల్లా లోని శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం



జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ సందర్శించారు. హాస్టల్ స్థితిగతుల గురించి విద్యార్థులతో మాట్లాడారు. సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగు నీటి సమస్య ఉందని, ట్రంకు పెట్టెలు,దుప్పట్లు, ప్లేట్స్, గ్లాసులు ఇవ్వలేదని స్కూల్లల్లో పుస్తకాలు



కూడా సరిగా ఇవ్వలేదని తమ సమస్యల్ని తెలిపారు. మరుగుదొడ్ల సౌకర్యం సరిగా లేదని కోతుల బెడద ఎక్కువైందని విద్యార్థులు తెలిపారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో పిల్లల మీద కూటమి ప్రభుత్వం కక్ష సాధిస్తుందన్నారు. హైకోర్టు హాస్టళ్ళ గురించి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించినా తీరు మార్చుకోలేదని విమర్శించారు. వెంటనే తమ వైఖరి మార్చుకోవాలని విద్యార్థుల పక్షాన కలెక్టర్ కి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కార దిశగా ఉద్యమం చేస్తామని తెలిపారు. బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు దేవేంద్ర విద్యార్థి నాయకులకి మద్దతుగా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని,క్రమశిక్షణతో మెలగాలని పిల్లల మీద కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్య చేపడుతుందని దుయ్య బట్టారు. ప్రభుత్వం కపట ప్రేమను బహుజన పిల్లల మీద చూపిస్తున్నదని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి గుగిళ్ల హరినాథ్ రెడ్డి,మహేష్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, బీసీ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు చిన్ని కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ వర ప్రసాద్ వైసీపీ కోవర్ట్

## హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా

**పులివెందుల టౌన్ జూలై 28సూర్య న్యూస్ :** జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కలిసి జగన్ దగ్గరకు వెళ్ళి లబ్ధి పొందిన మాట వాస్తవం కాదా అని రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా అన్నారు. పులివెందుల పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముద్దనూరు ఆర్.అండ్.బి లో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కలిసి జగన్ దగ్గరకు వెళ్ళి లబ్ధి పొందిన మాట వాస్తవం దీనికి మా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయని అన్నారు. మీ బంధువులు ఆరోగ్యం బాగా లేకపోతే తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసి ఏదో ఒకటి సాయం చేయాలని కోరడం వాస్తవం కాదా వర ప్రసాద్ అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వివేకానంద రెడ్డి ని ఓడించడానికి బీటెక్ రవి కి సహకరించిన మాట వాస్తవ కాదా మీరు ఆరోజు సహహరించారు కాబట్టే బీటెక్ రవి మాట్లాడలేదు బీటెక్ రవి విలువలతో కూడిన రాజకీయాలు



చేస్తున్నాడు కాబట్టే మీ జాతకాలు బయట పెట్టలేదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం బీటెక్ రవి అహర్నిశలు కృషి చేశాడని పోలింగ్ బూత్ లో మా ఏజెంట్ల మీద దాడులు చేసినా కూడా తట్టుకొని పులివెందులలో ఎమ్మెల్సీ ఎన్నికలలో మెజార్టీ తెప్పించిన వ్యక్తి బీటెక్ రవి అటువంటి వ్యక్తి రాంగోపాల్ రెడ్డి ని ఓడించాలని ఎలా చూస్తాడని తెలిపారు. బీటెక్ రవి నుంచి ఇలాగే అడ్డగోలుగా అవాస్తవాలు మాట్లాడితే సహించేది లేదని మీ బండారాలు మొత్తం బయట పెడతా ఇదే వరప్రసాద్ ఆరు నెలల క్రితం తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసి ఎంపీ అవినాష్ రెడ్డిని నమ్ముకొని 2 కోట్లు నష్టపోయినాను ఆదుకోండి అని తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసిన మాట వాస్తవం కాదా అని అన్నారు. ఇవన్నీ మాట్లాడితే మీరు వైయస్ కుటుంబ సభ్యుల ఇంటి గెట్ కూడా తాకలేరు. మీరు ఇలాగే అవాకులు చవాకులు పేలితే మీ జాతకాలు మొత్తం తెలుసు మీ జాతకాలను ప్రజల ముందు ఉంచాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పేకాట శిబిరం పై మెరుపు దాడి

**తాళ్లపూడి జూలై 28 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని అన్నదేవరపేట గ్రామంలో



సోమవారం మధ్యాహ్నం పలువురు వ్యక్తులు నగదు పెట్టి పేకాట ఆడుతున్నారనే సమాచారం మీద పేకాట ఆడుతున్న శిబిరం రైడ్ చేయడం జరిగిందని ఎస్సై. టి. రామకృష్ణ తెలిపారు. పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 9720 రూపాయల నగదు ను సీజ్ చేసి వారి మీద కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్.ఐ. తెలిపారు.

# పురంలో తీరనున్న దోమల బెడద

**హిందూపురంజూలై 28సూర్య న్యూస్ :** స్థానిక పురపాలక కార్యాలయానికి అధునాతన సాంకేతికత గల 15 స్ప్రేయర్లు మరియు రెండు ఫాగింగ్ మిషన్లను మున్సిపాలిటీకి




రావడం జరిగింది. దీంతో పురం లో దోమల బెడద తీరనుంది అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ డి. ఈ. రమేష్ కుమార్ మరియు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఫాగింగ్ మిషన్లను పరిశీలించి అవి ఏ విధంగా పనిచేస్తాయో వాటి పనితీరు ఎలా ఉంటుందో అని అక్కడే వాటి పనితీరును పరీక్షించారు. ఇంతకుముందు ఉన్న ఫాగింగ్ మిషన్ల కంటే ఇప్పుడు వచ్చిన వాటితో ఫాగింగ్ చేయడానికి చాలా అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. నాలుగు డివిజన్ లలో ఫాగింగ్ మిషన్ ఉపయోగించి దోమల బెడద లేకుండా చేస్తామని, అదేవిధంగా స్ప్రేయర్ల ద్వారా స్ప్రే చేయడం వల్ల కాలువలలో ఉన్న దోమల లార్వాదశలోనే ఉత్పత్తి కాకుండా చేయవచ్చని తెలియజేశారు. ఇంకనూ 15 స్ప్రేయర్లు, 2 ఫాగింగ్ మిషన్లు పది రోజుల్లో వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ. ఈ. శంకర్, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, మేస్త్రీలు మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు ద్వారా బోయకొండ ఆలయానికి

# రూ 77.83 లక్షలు ఆదాయం

**చౌడేపల్లి జూలై 28. సూర్య న్యూస్ :** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయానికి హుండీ లెక్కింపు ద్వారా రూ 77,83,633 ఆదాయంగా సమకూరినట్లు ఈవో ఉప



కమిషనర్ ఏకాంబరం తెలిపారు ఆలయంలో 35 రోజులు గాను నిర్వహిం చిన హుండీ లెక్కింపులో నగదు తో పాటు 21 గ్రాముల బంగారం 394




గ్రాముల వెండి ని భక్తులు అమ్మవారికి కానుకలుగా సమర్పించారన్నారు అదేవిధంగా హుండీ ద్వారా రూ 57,057 లు ఆదాయం వచ్చిందన్నారు వీటన్నింటితో పాటు పలు రకాలకు చెందిన విదేశీ కరెన్సీ ని అమ్మవారికి సమర్పించారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ ఆలయ అధికార అర్చక సిబ్బంది సేవకులు పోలీసులు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## చరిత్ర సబ్జెక్ట్ నిపుణుల కమిటీలో సభ్యులుగా

# డాక్టర్ బాలకొండ గంగాధర్

**వేంపల్లె జూలై 28 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉన్నత విద్య అనంతరం విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలన్న



ఆశయంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రారంభించిన నూతన విద్యా విధానం 2021 మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుట ప్రారంభించింది. దీనిలో భాగంగా వివిధ శాఖలకు నిపుణులు కమిటీలను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో నూతన పాఠ్య ప్రణాళికలను ఏర్పాటు చేస్తూ ఉంది . అందులో భాగంగా వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖాధిపతి డాక్టర్ బాలకొండ గంగాధర్ నిపుణుల కమిటీలో సభ్యుడిగా అవకాశం దక్కించుకున్నారు. ఈనెల 25వ తారీకు నుంచి 27వ తారీకు వరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాశాఖ చైర్మన్ మధు మూర్తి పర్యవేక్షణలో డిగ్రీ మూడు సంవత్సరముల మేజర్ మరియు మైనర్ సబ్జెక్టుల సంబంధించి పాఠ్య ప్రణాళికను తయారు చేయడం ప్రారంభించారు. నూతన పాఠ్య ప్రణాళికలో ఒకవైపు ఆంధ్ర ప్రదేశ్ ప్రాచీన, మధ్యయుగ ,ఆధునిక చరిత్రలతో పాటు భారతదేశ చరిత్రను కూడా సంపూర్ణంగా ఇందులో చేర్చడం జరిగిందని వారు తెలిపారు. దానితోపాటు డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించే పర్యాటక రంగం ,పర్యాటక గైడెన్స్, మ్యూజియం, జర్నలిజం లాంటి కోర్సులను కూడా ఈ పాఠ్య ప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బహుళ అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

# కేజీబీవీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

సమగ్ర శిక్ష రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా ప్రసన్న కుమార్ కి వినతి పత్రం అందిస్తున్న ఐసా (AISA) నాయకులు

**కర్నూలు జులై28సూర్య న్యూస్:** జిల్లాలో ఉన్న కేజీబీవీ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని నాణ్యమైన ఆహారం అందించాలని



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భం గా రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు మాట్లాడుతూ పేద మరియు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు సీట్లు పొందడం చాలా కష్టంగా మారింది. పేదరికం కారణంగా ప్రైవేటు పాఠశాలల్లో చదువుకోలేని ఎంతోమంది బాలికలకు కేజీబీవీ ఒక ఆశాకిరణం. ఈ పాఠశాల స్థాపన ముఖ్య ఉద్దేశ్యం పేద విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించడమే అయినప్పటికీ, ప్రస్తుతం సీట్ల కేటాయింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది అర్హులైన పేద విద్యార్థినులకు న్యాయం జరగడం లేదని మా దృష్టికి వచ్చింది. ఈ విషయంలో మీరు ప్రత్యేక శ్రద్ధ వహించి, పేద విద్యార్థినులకు సీట్ల కేటాయింపులో ప్రాధాన్యతనిచ్చి, పారదర్శకతను పాటించాలని తెలియజేస్తున్నాను టెండర్ ఏజెన్సీ సరఫరా చేస్తున్న బియ్యం, పప్పులు, నూనె, ఇతర నిత్యావసర సరుకులు నాసిరకంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ నాణ్యత లేని సరుకుల వల్ల విద్యార్థులకు సరైన పోషకాహారం అందడం లేదని, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేసినప్పటికీ, టెండర్ ఏజెన్సీ తన తీరు మార్చుకోలేదని, విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతోందని ఈ విషయంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి క్యాంపస్లో తరగతి గదులు సరిపోవడం లేదని వాటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం అనిల్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మహేష్ నాయకులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో రాణించాలి

## వైఎస్ఆర్సిపి మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లా నాగవేణి రెడ్డి

**కర్నూలు జులై28సూర్య న్యూస్:** నగరంలోని విట్టల్ నగర్ లో ఉన్న గుడ్ షెఫర్డ్ క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ముఖ్య అతిథిగా వైయస్సార్సీపి మహిళ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లా నాగవేణి రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం క్రీడాకారుల ఉద్దేశించి ప్రసంగిస్తూ చిన్నప్పటి నుంచి క్రీడల సాధన చేయడం అలవాటు చేసుకోవాలని వ్యాయామం తప్పనిసరిగా మన జీవితంలో చర్య కావాలని తెలిపారు. అత్యుత్తమ క్రీడా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నేరుగా ఉద్యోగాలు కల్పించే వెసలు బాటుని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడా నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి తాను ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి 14 బాలుర జట్లు 9






బాలికల జట్లు పాల్గొనగా బాలల విభాగంలో విజేతగా ఆశ్రమ పాఠశాల(తాండ్రపాడు) ద్వితీయ విజేతగా సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల (చిన్నటేకూరు) తృతీయ స్థానంలో గుడ్ షెఫర్డ్ పాఠశాల (విట్టల్ నగర్ , కర్నూల్ ) సాధించగా బాలికల విభాగంలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (పత్తికొండ) , ద్వితీయ విజేతగా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (కంబాలపాడు) తృతీయ విజేతగా సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల (వెల్దుర్తి) జట్లు నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు, గుడ్ షెఫర్డ్ విద్యాసంస్థల అధినేత మిన్నెల , జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు రాఘవేంద్ర , సుభాన్ భాష , కిరణ్ కుమార్ మధుసూదన్ , రమ్య , కాశీనాథ్, స్వాతి, ప్రకాష్ , రాజేశ్వరి, సునంద, సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వికలాంగ విద్యార్థికి వీల్ చైర్ వితరణ

**గోరంట్ల జూలై 28 సూర్య న్యూస్ :** పుట్టుకతోనే పోలియో వ్యాధితో వికలత్వంతో బాధపడుతూ నడవలేని పరిస్థితిలో పాఠశాలకు తల్లిదండ్రుల సహాయంతో వస్తున్న తరుణంలో తన స్నేహితుడి ద్వారా విషయం తెలుసుకున్న పూర్వపు విద్యార్థి గోరంట్ల చెందిన, హైదరాబాద్ లోస్థిరపడిన పూసల వెంకటరమణ వెంటనే వీల్ చైర్ నుగోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థి నాగార్జునకు అందజేయాలని పంపించారు,దీంతో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఈశ్వర్ ప్రసాద్ పాఠశాల సిబ్బంది సమక్షంలో విద్యార్థి నాగార్జున తల్లి దండ్రులు శాంతమ్మ నరసింహులుకు అందజేశారు,దీంతో వీల్ చైర్ అందించి తన దాతృత్వాన్ని చాటుకున్న పూర్వపు విద్యార్థి పూసల వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు, అదేవిధంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.




### వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో కఠినమైన,

## సాధ్యం కాని అధికారుల ఆంక్షలు

**నెల్లూరు జూలై 28 సూర్య న్యూస్ :** జిల్లాలో ఈనెల 31వ తారీఖున రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన పురస్కరించుకొని జిల్లా అధికారులు కొన్ని ఆంక్షలుతో కూడిన నోటీసులను జిల్లా నాయకులకు అందజేశారు.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించి మూడు వాహనాలను మాత్రమే అనుమతించబడతాయని.. అలాగే హెలి ప్యాడ్ వద్దకు కాని జైలు వద్దకు కాని కేవలం 10 మందికి మాత్రమే అనుమతిస్తామని నోటీసులో పొందుపరిచారు. అలాగే నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి వద్దకైతే ఒక్కరిని కూడా అనుమతించేది లేదని నోటీసుల ను 27వ తారీఖున జారీ చేశారు. ఈ నోటీసులు తీసుకునేందుకు వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి నిరాకరించారు..అందుకు ప్రత్యామ్నాయంగా సోమవారం అనగా 28 తారీఖున అధికారులు మరో నోటీసు జారీ చేసి.. జగన్మోహన్ రెడ్డి పర్యటనలో మూడు వాహనాలకు బదులుగా15 వాహనాలకు అనుమతిస్తామని అలాగే హెలిప్యాడ్ వద్దకు,కాని జైలు వద్దకు కాని.. కేవలం పదిమందికి మాత్రమే అనుమతిస్తామని పేర్కొనడం జరిగింది అని తెలిపారు. నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి వద్దకైతే.. ఎవరికీ అనుమతి ఉండదని తెలపడం జరిగింది. ఈ విషయమై ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో జగన్మోహన్ రెడ్డి పర్యటనకు అనుమతులు ఇచ్చిన అధికారులు అడుగడుగునా పెడుతున్న ఆంక్షలు చూస్తుంటే తెలుగుదేశం పార్టీ దుర్మార్గ వైఖరి అర్థమవుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి కి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకే వారి పర్యటనలో అడుగడుగునా ఆంక్షలు విధించి..ప్రజాభిమానాన్ని కట్టడి చేయాలన్న టిడిపి నేతల కుటిల పన్నాగాలు..మరోసారి వ్యక్తమయ్యాయన్నారు మండిపడ్డారు.





### టోర్నమెంట్ లో విజయం సాధించిన జట్లకు

## ట్రోఫీల బహూకరణ

**హిందూపురం జూలై 28 సూర్య న్యూస్:** పట్టణం లో ఎంజిఎం క్రీడా మైదానంలో ఎం.హెచ్ జబిఉల్లా ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి సోమవారం వరకూ 4 రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో మొత్తము 13 జట్లు పాల్గొన్నాయి. అందులో ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం జట్టు విజయం సాధించినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి. అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ టీమ్ 8 ఓవర్లతో 103/3 పరుగులు, మక్కా హాంటర్స్ టీమ్ 57/7 పరుగులు తీసినారు. అందులో ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం టీమ్ విన్నర్ గా నిలిచారు. గెలిచిన విన్నర్ ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం టీమ్ కు రూ.20 వేల రూపాయలు నగదు బహుమతి, రన్నర్ గా మక్కా హాంటర్స్ రహమత్ పురం టీమ్ కు రూ.10 వేల నగదు బహుమతి , ట్రోఫీలను అందజేసారు. క్రికెట్ ఆడటంలో గెలుపు ఓటమీ లు సాధారణమైనవని, క్రికెట్ గేమ్ క్రీడా స్ఫూర్తి తో ఆడాలని ఇరువురి జట్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు డైమండ్ బాబా, ఫాజిల్, జబి, హనీఫ్, సాదిక్, అన్సర్, తలహా సమాజ సేవకుడు ఉమర్ ఫరూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రస్థాయిలో వెండి పతకం సాదించిన

## నియా విజయ్

**గన్నవరం జులై 28 సూర్య న్యూస్:** తొమ్మిదవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మోడరన్ పెంటాతలన్ ఛాంపియన్షిప్ లో సత్తా చాటిన నియా సాహస విజయ్ గోగులమూడి. అండర్ 9 మిక్సడ్ క్యాటగిరిలో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచి రజత పతకం కైకసం చేసుకుంది. ఈ సంద ర్భంగా నియా విజయ్ ని ఆంధ్రప్రదేశ్ మోడరన్ పెంటాతలన్ అధ్యక్షులు వెలగపూడి ఉజ్వల్ వెండి పతకాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రాలు మాట్లాడుతూ నియా విజయ్ అతి చిన్న వయసులో పతాక విజేతగా నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందని, నియా విజయ్ కి క్రీడలలో మున్ముందు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నియా విజయ్ కి కృష్ణా డిస్ట్రిక్ట్ మోడ్రన్ వెంటా తలన్ ప్రధాన కార్యదర్శి మరీదు నరేంద్ర, ఉపాధ్యక్షులు కోట కృష్ణ మోహన్, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్ గోగులమూడి పాల్గొని నియా కు అభినందనలు తెలిపారు.



### పి.జి.ఆర్.ఎస్ లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన...

## పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**నెల్లూరు జులై 28 సూర్య న్యూస్:** ప్రజా ఫిర్యాదులు పరిష్కరించే విషయంలో కొన్ని శాఖలు వెనకంజ లో ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు, డి.ఆర్.డి. ఏ పి. డి నాగ రాజకుమారి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొన్ని శాఖలు బియాండ్ ఎస్.ఎల్.ఏ పోకుండా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా ప్రతి శాఖ కూడా ప్రజా ఫిర్యాదులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు విషయంలో ఆడిట్ నిర్వహించుకోవాలని సూచించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 450 ఫిర్యాదులు అందాయని అందులో అధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి-160,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు సంబంధించి -52 , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-32, పంచాయతీరాజ్-36, స్కూల్ ఎడ్యుకేషన్-25, మరియు పోలీస్ శాఖకు సంబంధించి-43 మిగతావి ఉన్నాయన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులకు అందజేసి త్వరితగతిని పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కార విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.





### రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న...

## సబ్సిడీ ఎరువులు సిద్ధం : ఆర్ వి రమణారెడ్డి

**చిన్నగొట్టిగల్లు జూలై 28 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ ఎరువులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని టిడిపి చిత్తూరు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి ఆర్ వి రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్న గొట్టిగల్లు రైతు భరోసా కేంద్రంలో కొట్టే శివకుమార్, సింగల్ విండో చైర్మన్ ముత్తం ప్రభాకర్, ఆర్ వి రమణా రెడ్డి ల సంయుక్త ఆధ్వర్యంలో ఏ ఓ ధనలక్ష్మి రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ముత్తం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నగొట్టిగల మండల క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని తెలిపారు. వ్యవసాయ అనుసంధానం కోసం రైతులు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లును అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్, సర్పంచ్ మనోహర్, వెంకీ, చోటా మస్తాన్, సుబ్రమణ్యం, ఎర్రయ్య, పాల వెంకటరమణ, సురేంద్ర నాయుడు,మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మన భవిష్యత్తు కోసం ప్రకృతిని..

## కాపాడుకుందాం


**వేంపల్లె జూలై 28 సూర్య న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పారిశ్రామిక ,శాస్త్ర ,సాంకేతిక విప్లవముల ఆధారంగా అంతరించిపోతున్న మన సహజ వనరులను కాపాడుకోవడానికి ఉత్తమ పద్ధతుల గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ను జరుపుకుంటామని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి తెలియ చేశారు. కళాశాలలో వృక్షశాస్త్ర విభాగాధిపతిగా పనిచేయుచున్న డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రకృతి యొక్క సార్వభౌమత్వాన్ని ఫలితంగా మానవాళికి జరిగే మేలులను వివరిస్తూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యతను ,విభిన్న ఉదాహరణల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.మల్లేశ్వరమ్మ విద్యార్థినీ, విద్యార్థుల చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ నాగలక్ష్మి దేవి, జి. ప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



### మండల విద్యాశాఖ అధికారిగా

## గోవిందు బాధ్యతలు

**నందవరం జులై 28 సూర్య న్యూస్:** మండల విద్యాశాఖ అధికారిగా గోవిందు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎమ్మిగనూరు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న తనను విద్యాశాఖ అధికారులు ఎంఈఓ గా ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. నందవరం మండల విద్యాశాఖ అధికారిగా తనదైన శైలిలో మండలంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు. నూతన మండల విద్యాశాఖ అధికారికి పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## ఎంపీటీసీ ఎన్నికకు నోటిఫికేషన్

**విడవలూరు జూలై 28 సూర్య న్యూస్ :** మండలంలోని నిడవలూరు బిట్టు అన్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం యొక్క కాళీ భర్తీ చేయుటకు రాష్ట్ర ఎన్నికల సంఘం జీవో నెంబర్ 126 సెక్షన్ బి వన్ ద్వారా జులై 28 తేదీన నోటిఫికేషన్ జారీ చేయడం అయిందని విడవలూరు ఎంపీడీవో టీ నగేష్ కుమారి తెలిపారు. ఈ ఎన్నికలు నిర్వహించుటకు రిటర్నింగ్ అధికారిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోవూరు వారిని , అదనపు రిటర్నింగ్ అధికారులుగా విడవలూరు తాసిల్దార్ కే చంద్రశేఖర రావు, మిడవలూరు ఎంపీడీవో టీ నగేష్ కుమారి లను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధారిటీ నియమించారు. ఎన్నికల షెడ్యూల్ 30వ తేదీన ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నామినేషన్లకు చివరి తేదీ ఒకటి ఎనిమిది 2005 సాయంత్రం ఐదు గంటలు అని తెలిపారు. రెండవ తేదీన నామినేషన్లు పరిశీలన కొనసాగుతుందని సాయంత్రం ఐదు గంటల వరకు తిరస్కరణ జరుగుతుందన్నారు. నాలుగో తేదీన అప్పిలేట్ అథారిటీ ద్వారా అప్పీలు పరిష్కరించు కోవచ్చు అన్నారు. ఐదో తేదీన నామినేషన్ల ఉపసంహరణ కు చివరి తేదీ సాయంత్రం మూడు గంటలకు తరువాత జాబితా ప్రచురణ చేస్తారు. 12వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. 13వ తేదీ రీపోలింగ్ అవసరమైన సో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తారు. 14వ తేదీ ఉదయం 8 గంటల నుండి ఓట్లు లెక్కింపు జరుగుతుంది. ఓట్లు లెక్కింపు తర్వాత ఫలితాలను ప్రకటిస్తారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థికి రిటర్నింగ్ అధికారి నియమావళినీ అందించడం జరుగుతుంది.

### వినతులపై స్పందనలో...

## పారదర్శకత తప్పనిసరి

**వసతి గృహాల్లో శుభ్రత తప్పనిసరి**

**పుట్టపర్తి జూలై 28 సూర్య న్యూస్:** అర్జీదారులు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశతో ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తారు. అలాంటి వారి వినతులను నిర్లక్ష్యంగా వదిలేయడం తగదు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి, ప్రతి ఫిర్యాదునికీ సత్వరంగా, పారదర్శకంగా పరిష్కారం కల్పించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ, "ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. వసతి గృహాలలో శుభ్రత, తాగునీటి నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించం. ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లు, వాష్‌రూములు, కిచెన్ తదితర అంశాలను అధికారులే ప్రత్యక్షంగా పరిశీలించాలి" అని అన్నారు. ఫిర్యాదుల వివరాలు ఇలా ఉన్నాయి:ముదిగుబ్బ మండలం గుంజేపల్లికి చెందిన వి. సునీతబాయి ఇంటి స్థలాన్ని అడ్డుకుంటున్నారని ఫిర్యాదు. సోమందేపల్లి మండలం పట్టుకుంటపల్లికి చెందిన వ్యక్తి భూ వివాద పరిష్కారం కోరారు. బత్తలపల్లి మండలం మల్యవంతం గ్రామానికి చెందిన చల్ల లోకేష్ ఆస్తి సమస్యపై న్యాయం కోరారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పుట్టపర్తి నుంచి 77, పెనుకొండ నుంచి 55, ధర్మవరం నుంచి 73, కదిరి నుంచి 29 ఫిర్యాదులు అందాయి. మొత్తం 234 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డీఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డిఆర్డీఏ పీడీ నరసయ్య, డిపివో సమత పాల్గొన్నారు.



## ప్రజలను మోసం చేస్తూ పరిపాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం

**ఆత్రేయపురం మండలంలో బాబు సూరిటి మోసం కార్యక్రమం గ్యారంటీ మేనిపోస్ట్ గుర్తు చేస్తూ వ్యాప్ విడుదల**

పాల్గొన్న వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గి రెడ్డి

**ఆత్రేయపురం జూలై 28 సూర్య న్యూస్:** ప్రజలను అనుక్షణం మోసం చేస్తూ పరిపాలన సాగించే వారు ఎవరైనా ఉన్నారంటే ఓటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని బాబు సూరి టి మాసం గ్యారెంటీ సూపర్ సిక్స్ మేని పోస్ట్ గుర్తు ఓపెన్ చేశారు . సోమవారం ఆత్రేయపురం మండలం పేరవరం వైఎస్ఆర్ పార్టీ కనుమూరి శ్రీను రాజు అధ్యక్షతన నిర్వహించిన బాబు సూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమంలో చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామం ప్రతి ఊరు, బాబు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియపరచి, తమ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుందని చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. ఆయన కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు. వైయస్సార్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందంటూ, ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నాయకులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రజలను అనుక్షణం మోసం చేస్తూ ఇచ్చిన హామీల మరిచి కక్షపూరిత పరిపాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు. మీరు ఇచ్చిన హామీలు ఆరో కొరకు చేసి పూర్తిస్థాయిలో చేసామంటూ, ప్రజలు మోసం చేస్తూనే ఉన్నారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానన్నారు 20 లక్షల ఉద్యోగాలు గాలికి వదిలారు. ఉచిత కాష్ అన్నారు పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఉచిత బస్సు ఇప్పటికే లేదని, తల్లికి వందనం ఆరో కొరకు వేసి చేతులు దులుపుకున్నారన్నారు. మీరు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో పూర్తిస్థాయి ప్రజలకు న్యాయం చేయకుండా, అనుక్షణం మోసం మోసం చేస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని, రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ప్రజలకు మంచి చేసిన రాబోయే రోజుల్లో మళ్ళీ వస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ప్రజలకు వైఎస్ఆర్ పార్టీ ఏమి మంచి చేసిందో, కోటమి ప్రభుత్వం ప్రజలను ఎలా దగా చేస్తున్నారో ఫోన్ ద్వారా ప్రశ్నించేందుకు ఒక వ్యాప్ ను విడుదల చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కుండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయిబాబు, కప్పల శ్రీధర్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోడ కూలి కార్మికుడి మృతి

**కుటుంబానికి ?10 లక్షల నష్టపరిహారం : ఎమ్మెల్యే బత్తుల**

**తూర్పుగోదావరి/ రాజానగరం జూలై 28సూర్య న్యూస్:** సంపత్‌నగరం గ్రామంలో నిర్మాణ పనుల మధ్య గోడ కూలిన ఘటనలో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతి చెందిన వ్యక్తి స్థానికంగా నివసిస్తున్న నరాల వెంకటరావు (45)గా గుర్తించారు. సంఘటనపై సమాచారం అందుకున్న రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ హుటాహుటిన రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.





**ప్రభుత్వ సహాయం అందిస్తాం:ఎమ్మెల్యే**

సమాచారం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల, బాధిత కుటుంబాన్ని ధైర్యపరిచారు. అనంతరం సంబంధిత బిల్డింగ్ యజమాని, కాంట్రాక్టర్‌లను పిలిపించి బాధిత కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించేందుకు ఒప్పించారు. "ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడతాం. అవసరమైనప్పుడు ప్రభుత్వ స్థాయిలో కూడా సహాయం చేస్తాం" అని ఎమ్మెల్యే బత్తుల హామీ ఇచ్చారు.పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో అకస్మాత్తుగా గోడ కూలి వచ్చిన ప్రమాదం స్థానికులను కలిచివేసింది. వెంకటరావుకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంపాదనాధారాన్ని కోల్పోయిన ఆ కుటుంబానికి ప్రజాప్రతినిధుల ఈ సహాయం కొంత మేర ఊరట కలిగించిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు

**శ్రీశైలం(దేవస్థానం) జూలై 28 సూర్య న్యూస్:** లోక కల్యాణార్థం పంచమఠాలలో సోమవారం ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకర మఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటా మఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణ శకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.




## చైతన్యం తీసుకురావడమే...
## వరలక్ష్మి కానుక ముఖ్య ఉద్దేశం

**లక్కీడ్రా ద్వారా 150 మంది మహిళలకు ఉచితంగా బంగారు రూపులు పంపిణీ**

**రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి గోకవరం జులై 28సూర్య న్యూస్:** మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడమే బంగారు వరలక్ష్మి కానుక ముఖ్య ఉద్దేశమని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం సూర్య ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన, బంగారు వరలక్ష్మి కానుక-3 కార్యక్రమం విజయవంతమైంది. తొలిత కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి దంపతులను అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, పూర్ణ కలశంతో స్వాగతం పలికి, పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వాలన చేసి లక్కీ డ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. డ్రాలో గెలిపోందిన 150 మంది మహిళలకు ఉచితంగా బంగారు రూపులను కంబాల శ్రీనివాసరావు, దంప తులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో మహిళలు ఎంతో సంతోషంగా, పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో 2023 సంవత్సరంలో బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. అప్పుడు లక్కీ డ్రాలో బంగారు రూపులు గెలుపొందిన పేద మహిళలు కన్నీరుమున్నీరయ్యి, ఎంతో అదృష్టంగా భావించారని, వారి ఆనందాన్ని కల్లారా చూసానన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కనుక-3 మొదలుపెట్టామన్నారు. గత ఏడాది పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని, లక్కీ డ్రాలో గెలుపొందని మహిళలకు మాత్రమే ఈ ఏడాది లక్కీ డ్రా నిర్వహిస్తున్నామన్నారు.. రాజానగరం, జగ్గంపేట, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో బంగారు వరలక్ష్మి కనుక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే రాజానగరం, సీతానగరం గ్రామాల్లో కొత్త రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్నారు. లక్కీ డ్రాలో రూపులు రాని మహిళలకు కనకదుర్గమ్మ అమ్మవారి పసుపు, కుంకుమ, జాకెట్ పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ గోకవరం అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, పసల గణేష్, దేశాల నరేష్, మంగరౌత్ పద్దరాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.








# నాటు తుపాకి స్వాధీనం వ్యక్తి అరెస్ట్

**నాటు తుపాకిని స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు**

**రుద్రవరం జూలై 28 సూర్య న్యూస్:** నాటు తుపాకీతో అడవి జంతువులను వేటాడేందుకు అటవీ ప్రాంతంలో సంచరిస్తుండగా దాడి చేసి నాటు తుపాకిని స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఇంచార్జ్ రేంజ్ అధికారి ముర్తుజావలి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల మేరకు అక్రమంగా నాటు తుపాకీతో అహోబిలం నార్త్ బీటు లోని నూతల బావి సమీపంలో అహోబిలం గ్రామానికి చెందిన వేటగాళ్లను గుర్తించేందుకు అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బందితో ఆదివారం దాడి చేయడం జరిగిందన్నారు. అహోబిలం గ్రామానికి చెందిన ప్రభాకర్, మరో ముగ్గురు కలిసి అడవీలోకి నాటు తుపాకీతో వెళ్లి అడవి జంతువులను వేటాడి చంపేందుకు తిరుగుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో ప్రభాకర్ అనే వ్యక్తి నీ అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న నాటు తుపాకిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి సోమవారం ఆళ్లగడ్డ కోర్టులో హాజరు పరచగా కోర్టు అతనికి 15 రోజులు రిమాండ్ విధించడం జరిగిందన్నారు. పరారీలో ఉన్న మరో ముగ్గురిని అతి త్వరలోనే పట్టుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. వన్య ప్రాణులకు హాని తలపెడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈయన వెంట సెక్షన్ అధికారి రామకృష్ణ, బీటు అధికారులు నాగ హుస్సేనయ్య , నాగేంద్ర గౌడ్, ప్రొటెక్షన్ వాచర్లు సంజీవ, నాయక్ ఉన్నారు.



### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో
## పాల్గొన్న ఎమ్మెల్యే

**నందికొట్కూరు జూలై 28 సూర్య న్యూస్:** మిడ్తూరు మండలం సుంకేసుల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య గ్రామ నాయకులు భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు గురించి వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవడంతో పాటు రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ, తల్లికి వందనం పథకాలు అమలు చేయడంతో గ్రామ ప్రజలు మహిళలు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఖాత రమేష్ రెడ్డి గారు, వెంకటేశ్వర రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, సుబ్బారావు, వెంకటయ్య, పుల్లయ్య, తిరుపతయ్య, కులాయి, శబ్బు, నరసింహ గౌడ్, మహేష్, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.



## శ్రీశైలంలో వైభవంగా నాగుల చవితి వేడుకలు

**శ్రీశైలం(దేవస్థానం) జూలై 28 సూర్య న్యూస్** నాగులచవితి నాగులచవితిని కొన్ని ప్రాంతాలలో శ్రావణమాసంలో ఆచరిస్తుండగా, మరికొన్ని చోట్ల కార్తీకమాసంలో ఆచరిస్తున్నారు.ఈ కారణంగా శ్రావణ శుద్ధ చవితి అయిన సోమవారం నాడు పలువురు భక్తులు ఆలయ ప్రాంగణంలోని నాగులకట్ట వద్ద నాగదేవతలను పూజించారు. వేకువ జాము నుండి భక్తులు నాగులకట్ట వద్దకు చేరు కొని పత్తితో చేసిన వస్త్రం, యజ్ఞోపవీతం, పలు రకాల పుష్పాలు మొదలైన వాటితో నాగమూ ర్తులను అలంకరించి పాలతో అభిషే కించారు. తరువాత నువ్వులపిండి, చలిమిడి, వడపప్పు లను నివేదించారు. కాగా మన సంస్కృతిలో నాగసంప్రదాయానికి ఎంతో ప్రాముఖ్యం వుంది. అదేవిధంగా శ్రీశైలంలో కూడా పలుచోట్ల నాగవిగ్రహాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఆలయ ప్రాకారంపై పలుచోట్ల నాగశిల్పాలను దర్శించవచ్చు. ఈ నాగశిల్పాలలో తూర్పు ప్రాకారంపై గల ఆదిశేషుడు, దక్షిణవైపున గల నాగబంధశిల్పం ముఖ్యమైనవి.



### తెర్నేకల్ సురేందర్ రెడ్డిని కలిసిన
## తాలూకా వైకాపా నాయకులు

**ఆలూరు (రూరల్) జూలై 28 సూర్య న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డిని సోమవారం కర్నూలులోని కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గం వైకాపా నాయకులు హాలిగెర వెంకట రెడ్డి, సర్పంచ్ పెద్ది రెడ్డి , శ్రీనివాస రెడ్డి, రంగస్వామి, రఘు రెడ్డి తదితరులు కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సత్క రించారు. అనంతరం ఆలూరు నియోజకవర్గం లోని ఆయా మండలాల సమస్యలను ఆయనకు వివరించారు.



### కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రయోజనాలతో
## అభివృద్ధి పనులు

**రూ.32 లక్షలతో శీలం నూకరాజు కల్యాణ మండపం వద్ద రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన**

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరంజూలై 28సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రయోజనాలతో అభివృద్ధి పనులు చేపడుతోందని, గత వైసీపీ పాలనలో చేసినట్లుగా హడావిడిగా పనులు చేసి చేతులు దులుపు కోవడం తమ విధానం కాదని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేశారు. సోమవారం టీడీపీ నాయకులతో కలిసి ఆయన రూ. 32 లక్షలతో శీలం నూకరాజు కల్యాణ మండపం వద్ద రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ముగ్గపేట నుంచి గోరక్షణపేట, గేదెల నూకరాజు లే అవుట్, షెల్టాన్ వరకు అభివృద్ధి పనులుచేపట్టారని, ఈ మార్గంలో నిత్యం భారీ వాహనాలు తిరగడం వల్ల ఎన్నిసార్లు వేసినా కల్వర్టు, రోడ్డు కుంగిపోతోందని సీనియర్ నాయకులు చెబుతున్నారని, దీనిని పక్కాగా నిర్మించేందుకు రూ. కోటి 50 లక్షలతో నిర్మాణం చేపట్టామని తెలిపారు. గోరక్షణపేట పైపులైన్ పనులు పక్కాగా చేపట్టామని, దురదృష్టవశాత్తు ఈ పనులు జరిగేచోట ప్రమాదంలో సోదర సమానుడైన ఒకరిని కోల్పోయామని, ఆ కుటుంబాన్ని ఆదుకున్నామని ఆయన చెప్పారు. ఐదు నెలలుగా ఈ పనులు జరుగుతున్నాయని ఎందుకింత జాప్యం అని అధికారులను అడిగితే పైపులైన్ పనులు పూర్తయినా లోపల సర్దుకుందా లేదా అనేది పరిశీలించడానికి కనీసం 45 రోజులు వేచి చూడాలని అందుకే పూడ్చి వేయకుండా ఆగామని అధికారులు చెప్పారని ఆయన వివరించారు. రోడ్లు కుంగిపోకుండా అన్ని పనులు పక్కాగా చేస్తున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏపని చేసినా 50 ఏళ్ళు నిలిచేలా చేస్తుందని త్వరలో ఈ పైపులైన్ పనులు పూర్తి చేసి రోడ్డు కూడా వేస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఈ రోడ్డులో హెవీ ట్రాఫిక్ ఉంటుందని, ఇప్పుడు ఇక్కడ మాట్లాడుతుండగానే మూడు ఆర్టీసీ బస్సులు వెళ్ళాయని ఇలాంటి రోడ్డులో కలకాలం నిలిచే విధంగా పనులు ఉండాలని ఆయన అన్నారు. ప్రజలు ఈ అసౌకర్యానికి సహకరించాలని ఆయన కోరారు. అలాగే రూ.32 లక్షలతో రోడ్డు నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీను, ఉప్పులూరి విశ్వనాథ్, కోకొనట్ వాసు, చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, శ్రీలత, కప్పల వెలుగు కుమారి, రాయి అప్పన్న బాబు, దాస్యం ప్రసాద్, సలాది ఆనంద్, ఆదారి లక్ష్మీ నారాయణ, రఫిక్ రాజా, వై దేవి ప్రసాద్, శ్రీనివాస్, శివారెడ్డి, చాపల చిన్న రాజు, వానపల్లి శ్రీనివాస్, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.



## మంత్రాలయం ఎం ఈ ఓ ను సస్పెండ్ చేయాలి

**స్లెట్ ప్రైవేట్ పాఠశాలపై బంధు ప్రీతి చూపిస్తున్న ఎంఈఓ**

**సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘం నాయకులు**

**మంత్రాలయం జూలై 28 సూర్య న్యూస్ :** మండలంలో ప్రవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ మొయినుద్దీన్ ను సస్పెండ్ చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అఫ్రిది ఆర్ ఏ వి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ మంత్రాలయంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలో కొన్ని స్లేట్ పాఠశాల గ్లోబల్ జీనియస్ పరిమళ పాఠశాల ఈ పాఠశాలలకు సరైన అనుమతులు లేకపోయినా సరైన అనుమతులు ఉన్నాయని పాఠశాలలను నడిపించడం జరుగుతుంది దీనిని బట్టి చూస్తే ఎంఈఓ పాఠశాల యాజమాన్యాల దగ్గర ముడుపులు పుచ్చుకుంటున్నట్లు తెలుస్తుంది జీనియస్ గ్లోబల్ పాఠశాలల్లో నవోదయ గురుకుల సైనిక కోచింగ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజు లు వసూలు చేయడం జరుగుతుంది ఈ కోచింగ్ సంబంధించి ఈ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా కల్పించడం జరిగింది స్లేట్ పాఠశాలలో అయితే ఎక్స్ట్రా ఆక్టివిటీస్ పేరుతో అధిక వసూళ్లు ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది ఇవే కాకుండా దీనికి అదనంగా బుక్స్ యూనిఫామ్ యాక్టివిటీస్ పరీక్షల ఫీజు పేరుతో వేలకు వేలు తల్లిదండ్రుల ముక్కు పిండి వసూలు చేయడం దారుణమని పాఠశాల రవాణాకు సంబంధించినటువంటి బస్సుల విషయంలో పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో వేసల్లో ఒక గొర్రెల మందల ఎక్కించుకోవడం జరుగుతుంది దీనిని ప్రశ్నించాల్సినటువంటి ఎంఈఓ ప్రశ్నించకుండా వారు ఇచ్చే ముడుపులకు ఈయన లొంగిపోవడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనాపై విద్యాధికారులు దీనిని గమనించి విచారణ జరిపి ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.



# సంక్షేమ రంగానికి గండిపడుతోందన్న విమర్శలు

**కూటమి ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్న నాయకులు...ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు హాస్టళ్లు**

**హాస్టళ్లలో దుస్థితి - సంక్షేమం పక్కదారి.. పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం**

**రాజమహేంద్రవరంజూలై 28 సూర్య న్యూస్:** రాజమండ్రి ప్రెస్ క్లబ్ సోమవారం జరిగిన మీడియా సమావేశంలో సంక్షేమ రంగానికి గండిపడుతోందన్న విమర్శలు కూటమి ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్నాయి.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు హాస్టళ్లలో కనీస సదుపాయాలు లేక దుస్థితి చవిచూస్తున్నారని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అత్యాధునిక టెక్నాలజీ ప్రాజెక్టులు అయిన క్వాంటం వ్యాలీ, ఏఐ సంస్థలపై ప్రభుత్వం దృష్టి సారించినప్పటికీ.. హాస్టళ్లలో విద్యార్థులపై ఎలాంటి కనికరమూ చూపడం లేదన్న ఆరోపణలు ఎదురవుతు న్నాయి. రేషన్ బియ్యం నాణ్యతపై స్వయంగా మంత్రివర్గ సభ్యులే శంకా వ్యక్తం చేసినా.. ప్రభుత్వం స్పందించకపోవడం గమనార్హం.హాస్టల్లో విద్యార్థుల ఆరోగ్యం హరివిల్లులోహాస్టల్లో పరిశుభ్రత లోపంతో విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారని స్థానికుల ఆవేదన వ్యక్తమవుతోంది. నాడు-నేడు పథకంలో జగన్ ప్రభుత్వం హాస్టళ్లకు ప్రాధాన్యత ఇచ్చినా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం హాస్టళ్ల నిర్వహణను గాలికి వదిలేసిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మత్తు పాలసీకి ప్రజారోగ్యం బలియవుతోంది.లిక్కర్ పాలసీలో తాము కొత్త బ్రాండ్లకు అనుమతి ఇవ్వలేదన్న జగన్ వ్యాఖ్యల్ని ప్రముఖ నాయకులు ప్రస్తావిస్తూ.. కూటమి పాలనలో మత్తు కల్చర్ పెరిగిందని, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. గంజాయి, డ్రగ్స్ వ్యవహారాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, ఎన్నికలకు ముందు విశాఖలో పట్టుబడిన డ్రగ్స్ వ్యవహారంపై సమాధానం చెప్పాలంటున్నారు. అవినీతి పాలన ఇసుక దోపిడీకి నిదర్శనం ఇసుక మాఫియాపై కూడా కఠిన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డ్రెడ్జర్లు పెట్టి ఇసుక కొండలను తవ్వి దోచేస్తున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. మిథున్ రెడ్డి అరెస్ట్ అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వమే ఆ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆరోపిస్తున్నారు. రుణ భారం – లక్షా 80 వేల కోట్లు? కూటమి ప్రభుత్వం 14 నెలల్లో రూ.1.80 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశదని, ఇది రాష్ట్ర భవిష్యత్ పై ముప్పుగా మారుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రజాధనాన్ని దోచే వారే నీతి మాట్లాడటం విడ్డూరం అంటూ గోరంట్ల బొచ్చి చౌదరి వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు గురయ్యాయి.

